# ప్రజాశక్తి

శనివారం 13 మే 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంఎల్‌ఎ పేర్ని, కలెక్టర్ పి.రాజాబాబు

# సిఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

## ఎంఎల్‌ఎ పేర్ని, కలెక్టర్ రాజబాబాబు

**ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) :** కష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో ఈ నెల 22న జరిగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను మాజీ మంత్రి, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని), జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పరిశీలించారు. మొదటిగా సీఎం బహిరంగ సభ ప్రాంగణం కోసం ఎంపిక చేసిన చిలకలపూడి ఈతకొలను సమీపంలో గల ఎనిమిదిన్నర ఎకరాల భారత్ స్కౌట్స్, గైడ్స్ ప్రాంతీయ శిక్షణా శిబిరం మైదానాన్ని పరిశీలించారు. అనంతరం హెలీప్యాడ్ కోసం నిర్దేశించిన పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌ను పరిశీలించారు. తర్వాత స్థానిక గిలకలదిండిలో రూ.348 కోట్లతో ఫిషింగ్ హార్బర్ వద్ద జరుగుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీ మ్యారీ టైం పేజ్ -1 ఫిషింగ్ హార్బర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.మునిరెడ్డి , సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ ఎన్‌డిఎస్ ప్రసాద్ ఫిషింగ్ హార్బర్‌లో జరుగుతున్న పనులను మ్యాప్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. సీమౌత్ (సముద్రపు మొగ)

(మిగతా 6లో)

# ఎసిబి వలలో తాడిగడప ఆర్ఐ

**ప్రజాశక్తి - విజయవాడ :** డిజిపి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఏసిబి 14400 కాల్ సెంటర్, ఏసిబి యాప్ ద్వారా అవినీతి అధికారులపై వచ్చిన ఫిర్యాదులతో కష్ణా జిల్లా తాడిగడప మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్‌పై శుక్రవారం దాడులు నిర్వహించారు. కృష్ణాజిల్లా పెనమలూరు మండలం కానూరు గ్రామానికి చెందిన బాధితుడు స్థానికంగా నూతనంగా నిర్మించిన ఇంటికి అసెస్‌మెంట్ నెంబర్ (పన్ను స్థిరీకరణ, కొత్తగా నిర్మించిన ఇంటికి డోర్ నెంబర్) కేటాయింపు కోసం తాడిగడప మున్సిపాలిటీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. అయితే అసెస్‌మెంట్ నెంబర్ కోసం తాడిగడప మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ యరకరాజు వెంకట సుబ్బరాజు రూ.6 వేలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఎసిబి

(మిగతా 6లో)

# పసుపు రైతు విలవిల

- కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై ప్రభుత్వం మీనమేషాలు
- మద్దతు ధర లభించక ఎకరాకు రూ. 50 వేల నష్టం

**ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి**

ఆరుగాలం కష్టించి పండించిన పసుపు పంట సేకరణకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోంది. దీంతో కనీస మద్దతు ధర అందక మార్కెట్లో తక్కువ ధరకే రైతులు పంటను అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వం క్వింటా పసుపు కనీస మద్దతు ధరను రూ.6,850గా ప్రభుత్వం నిర్ణయించింది. అత్యంత నాణ్యమైన పసుపును క్వింటా రూ.5,400లకు, తడిచి రంగు మారిన (కటుక వచ్చిన) పసుపును రూ. 4200లకు మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. కనీస మద్దతు ధరకన్నా రూ.1400 నుంచి రూ.2,600 వరకు రైతులు నష్టపోయి అమ్ముకోవాల్సి వస్తోంది. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి సాగు చేస్తే చివరకు అయినకాడికి అమ్ముకుని నష్టపోవాల్సి వస్తోందని పసుపు రైతులు వాపోతున్నారు.

గత రెండేళ్లుగా మార్క్‌ఫెడ్ జోక్యంతో పసుపు పంట సాగు చేసిన రైతులకు కనీస మద్దతు ధర లభిస్తోంది. ఇది కొంత మేర రైతులకు ఊరటనిస్తోంది.

ఈనేపథ్యంలోనే 2022-23 ఖరీఫ్ సీజన్లో కృష్ణాజిల్లాలోని 15 మండలాల్లో 4,253 ఎకరాల విస్తీర్ణంలో పసుపు పంట సాగు చేశారు. 1,18,182 క్వింటాళ్ల దిగుబడి వచ్చినట్లు ఉద్యానవనశాఖ అధికారులు అంచనా వేశారు. సగటున ఎకరాకు 27 క్వింటాళ్ల మేర దిగుబడులు రానున్నాయి. అయితే బహిరంగ మార్కెట్లో నాణ్యమైన పసుపు విక్రయించిన రైతు ఎకరాకు రూ.37,800, కటుక వచ్చిన పసుపు విక్రయించిన రైతుకు రూ.70,200లు ధరలో కోత పడుతోంది. ఎకరా పసుపు పంట సాగు చేసేందుకు రూ.1.50 లక్షల వరకు వ్యయం అవుతోంది. తడిసిన పసుపు విక్రయించిన రైతుకు ఎకరాకు

(మిగతా 6లో)

అశ్రు నివాళులు

మంచితనం, మానవత్వం మూర్తీభవించిన మహోన్నత మూర్తి
శ్రీమతి మల్లాది బాల త్రిపుర సుందరమ్మ గారి
మరణానికి చింతిస్తూ...
వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
శోకతప్త హృదయాలతో అంజలి ఘటిస్తూ...
వారి కుటుంబ సభ్యులకు
మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.

చౌదరి మురళీ
బేవర వెంకటేశ్వరరావు (భూలోకం)
పాపయ్య
నిమ్మకాయల అప్పారావు
బీసెంట్ రోడ్డు హాకర్స్ యూనియన్
విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం.

# ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

నందిగామలో...

గంపలగూడెంలో...

**ప్రజాశక్తి-నందిగామ** : ఉపాధి హామీ కూలీలకు పలుగు, పార్లు ఇవ్వాలని, ఇతర కనీస సౌకర్యాలు కల్పించాలని, ఉపాధి హామీ రక్షణ యాత్ర లో భాగంగా శుక్రవారం నందిగామ మండలం రాఘవా పురం గ్రామంలో ఉపాధి హామీ కూలీల సమస్యలు తెలుసు కున్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సయ్యద్ ఖాసిం బందంగా కూలీలు వద్దకు వెళ్లి పనులు పరిశీలించారు . ఈ సందర్భంగా కూలీలు నాయకులతో మాట్లాడుతూ పనిచేసే చోట కనీస సౌకర్యాలు లేవని అదేవిధంగా గతంలో పలుగు, పార ఇతర సౌకర్యాలు కల్పించే వాళ్లని ఇప్పుడు అవి ఏమీ లేవని టెంట్లు, నీళ్ళ, మెడికల్ కిట్లు కట్టకు ఇతర సౌకర్యాలకు డబ్బులు కలిసేవని వారు అన్నారు . కూలీ ఎంత పడుతుందో తెలియని పరిస్థితి ఉందని, ఫే స్లిప్ లు ఇచ్చే వారు లేరని నాయకులకు తెలియజేశారు. అదేవిధంగా పనిచేసే చోట భద్రత మంచినీళ్ల టెంటు ఐదు కిలోమీటర్లు దూరం నుంచి వెళ్లవలసి వస్తే రానుగోను చార్జీలు గాయాలు పాలైతే ప్రాథమిక చికిత్స గర్భిణీలు వద్దులు వికలాంగులు చేయగలిగే పనులు ఇవ్వాలని వారు అన్నారు . ఈ కార్యక్రమంలో నాయకులు, మెట్లు కూలీలు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గంపలగూడెం** : సరైన పనికి సరైన కూలీ చెల్లించాలని ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి పానం ఆనందరావు ప్రభు త్వాన్ని కోరారు. శనివారం ఆయన అనుమలంకలో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా దాదాపు 250 మంది కూలీలు పనిచేస్తుండగా, వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. కూలీలు మాట్లాడుతూ, పనికి తగిన డబ్బులు రావడం లేదని సకాలంలో జమ చేయడం లేదని తెలిపారు.ఈ నేపథ్యంలో ఆనందరావు మాట్లాడుతూ, సమాన వేతనం, చేసిన పనికి సకాలంలో సొమ్ము జమ చేయాలని డిమాండ్ చేశారు.సదరు ఉద్యోగులు మెయింటైన్ చేస్తున్న రికార్డులలో తెలుగు మాత్రమే ఉండాలని, మాస్టర్లను విధిగా కూలీలకు అర్థమయ్యే విధంగా ప్రింటింగ్ చేయించాలని తెలిపారు. పనుల సందర్భంలో నీడ, మంచినీరు, వైద్య సదుపాయాలు తదితర అంశాలను సంపూర్తిగా ఏర్పాట్లు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మద్ది రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల ఆందోళన

**ప్రజాశక్తి-అజిత్‌సింగ్‌నగర్** : భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కృష్ణ హెూటల్ సెంటర్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె.దుర్గరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవటం లేదని, రాష్ట్ర ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యం వల్ల నిర్మాణ కార్మికులకు పనులు తగ్గిపోయి పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ కార్యదర్శి యం.బాబురావు. సెంట్రల్ సిటీ బిల్డింగ్ రంగం సహాయ కార్యదర్శి యన్.పవన్ కుమార్.నాగార్జున, రాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## వెల్లటూరు సొసైటీలో అవకతవకలపై విచారణ

**ప్రజాశక్తి-మైలవరం** : జి.కొండూరు మండలం వెల్లటూరు లోని ప్రాథమిక వ్యవసాయ పరస్పర సహకార పరపతి సంఘం (సొసైటీలో) అవకతవకలు జరిగాయని పలువురు రైతులు ఇటీవల స్పందనలో ఫిర్యాదు చేశారు.ఈ మేరకు శుక్రవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ అధికారిగా అసిస్టెంట్ రిజిస్ట్రార్ నాగ శ్రీదేవి సొసైటీలో విచారణ చేపట్టారు.గతంలో రైతుల నుంచి షేర్ ధనం అధికంగా వసూలు చేశారంటూ ఆరోపణలు వచ్చాయి.దీంతో శ్రీదేవి రైతుల నుంచి విడివిడిగా వారి స్టేట్మెంట్లను రికార్డు చేశారు.అనంతరం మాట్లాడుతూ రైతుల నుంచి తీసుకున్న స్టేట్మెంట్లను ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

నర్సులను సన్మానిస్తున్న దృశ్యం

## నర్సుల సేవలు మరువలేనివి

**ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ** : వైద్యరంగంలో నిస్వార్థమైన సేవలలో తరిస్తున్న నర్సులే ప్రతి ఒక్కరికి అసలైన మాతమూర్తులని, వారి సేవలు రోగుల హదయాలలో ఎన్నటికి చిరస్మరణీయులుగా నిలుస్తారని ఏపిఎన్జివో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ అన్నారు. అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక గాంధీనగర్లోని ఏపిఎన్జివో హెూమ్ నుందు నర్సులకు ఎన్జివో అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నర్సులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ. విద్యా సాగర్ మాట్లాడుతూ నర్సుల సేవలు మరువలేనివని, ప్రతి ఒక్కరి హదయంలో చిరస్మరనీయంగా గుర్తుండిపోతారన్నారు. అనంతరం దంత వైద్యశాలకు చెందిన కె. శివలీల, వి. రాణి, పాత ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన కె. ఇందిరాదేవి, బి విజయశ్రీ, సిహెచ్ కళ్యాణి, టి తబిత, యం ఝన్సీరాణి, నూతన జనరల్ ఆసుపత్రికి చెందిన ఎ.కె. షమావల్లాబేగం, డి. కనకదుర్గలను ఘనంగా సన్మానిం చారు. ఏపిఎన్జివో అసోసియేషన్ కోశాధికారి బి సతీష్ కుమార్, సహాధ్యాక్షులు బి వి రమణ, ఉపాధ్యాక్షులు యం రాజబాబు, నగరశాఖ కార్యవర్గ సభ్యులు సిహెచ్ శ్రీరామ్, కె. సంపత్కుమార్, వి.వి. ప్రసాద్, నాజీర్ ఉద్దీన్ కాశీంసాహెబ్, శివశంకర్, శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - విజయవాడ రూరల్** : విజయవాడ రూరల్ మండలం నున్నలోని ప్రజావైద్యశాలలో అంతర్జాతీయ నర్సింగ్ డే సెలబ్రేషన్స్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సులకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వైద్యశాల హెడ్ నర్స్ పి మణి, ఫార్మాసిస్ట్ కాట్రగడ్డ రవి కుమార్, టెక్నీషియన్ శాంతకుమారి, నర్సులు వెంకటేశ్వరమ్మ, సౌందర్య, సుమతి కేక్ కట్ చేశారు.

# 15న పరిటాలలో పాదయాత్ర : టిడిపి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**ప్రజాశక్తి -నందిగామ** : నారా లోకేష్ పాదయాత్ర ఈనెల 15వ తేదీన 100 రోజుల మైలురాయి చేర నుండటంతో అదే రోజున నందిగామ నియోజక వర్గంలో సాయంత్రం 4:00 గంటల నుంచి పరిటాల సాయిబాబా గుడి వద్ద నుంచి కంచికచర్ల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు సంఘీభావంగా పాదయాత్ర జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. పట్టణం కాకానినగర్ మాజీ ఎమ్మెల్యే సౌమ్య కార్యాలయం నందు శుక్రవారం నాడు సమన్వయ కమిటీ సభ్యులతో కలిసి నియోజకవర్గ సమన్వయ సమావేశంలో సమావేశమై అనంతరం జీవో నెంబర్ ఒకటి రద్దు పై సంబరాలలో సౌమ్య పాల్గొ న్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ (చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతంగా దూసుకెళ్తోం దన్నారు. పలు ప్రాంతాల్లో పాదయాత్రకు పోలీసులు, ప్రభుత్వం అనేక అడ్డంకులు సష్టించినప్పటికీ వాటిన్నంటినీ అధిగమిస్తూ పాదయాత్ర చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోట వీరబాబు, కోగంటి బాబు, వీరంకి వీరస్వామి, ఏచూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ

**ప్రజాశక్తి-మైలవరం** : స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ వద్ద దాతల సహకారంతో వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు శుక్రవారం మజ్జిగ పంపిణీ ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి వైఎస్ ఆర్సిపి మండల ఆధ్యక్షుడు వెంకటరావు మైలవరం ఉప సర్పంచ్ చామల సీతారామిరెడ్డి సహకారంతో మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పాల నారాయణరెడ్డి, ఆలమూరు చంద్రశేఖర్, ఐ నీడ్ పుల్లారెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన రవిశంకర్

**ప్రజాశక్తి -నందిగామ** : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానుతో కలిసి కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రశంకర్ శుక్రవారం కలిశారు. ముఖ్యమంత్రి జగన్ ను కలవడం ఆనందంగా ఉందని రవిశంకర్ తెలిపారు.

# బాప్‌గార్డ్ మిషన్ ప్రారంభం

**ప్రజాశక్తి-కంచికచర్ల** :. కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం బాప్ గార్డు మిషన్‌ను నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ప్రారంభించారు. కీసర స్వర్ణ టోల్ వే యాజమాన్యం .17.4 లక్షలతో కొనుగోలు చేసిన బాప్ గార్డ్ మిషన్ ను కంచికచర్ల గ్రామపంచాయతీ శుక్రవారం ఎమ్మెల్యే అందజేశారు. సామాజిక బాధ్యతగా సియస్ఆర్ నిధులతో కంచికచర్ల పారిశుద్ధ్య మెరుగుదలకు బాప్ గార్డు మిషన్ ను అందించిన స్వర్ణ టోల్ ప్లాజా యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బషీర్, వైస్ ఎంపీపీలు బండి మల్లికార్జునరావు, వెలగలేటి మాధవి, సర్పంచ్ వేల్పుల సునీత, ఎంపిడిఓ బాలశంకర్ తాహసీల్దార్ శంకర్ బాబు, పిఓఆర్డీ శ్రీనివాసరావు , సొసైటీ అధ్యక్షులు కాలవ పెదబాబు, నాయకులు పరిటాల రాము, రాయల నరసింహారావు, కర్ల రామకష్ణ, బుడ్డి సత్యనారాయణ, వేల్పుల శ్రీనివాసరావు, ఈవో రవికుమార్, స్వర్ణ టోల్ వేస్ మేనేజర్ రాజారావు తదితరులు పాల్గొన్నారు

## నాగలక్ష్మి దేవాలయ వార్షికోత్సవం

**ప్రజాశక్తి-కంచికచర్ల** : కంచికచర్ల వసంత కాలనీలోని శ్రీనాగలక్ష్మి దేవాలయం పదవ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు నన్నపనేని లక్ష్మీనారాయణ, మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు నాయకులు గుర్రం రామకష్ణ నన్నపనేని సీతారామరాజు నన్నపనేని కష్ణమూర్తి టౌన్ పార్టీ అధ్యక్షుడు వేమా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## గణితంపై విద్యార్థులకు మెళకువలు

**ప్రజాశక్తి-మైలవరం** : వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా శుక్రవారం మైలవరం శాఖా గ్రంధాలయంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల తిరువురు అధ్యాపకుడు కె.నాగరాజు విద్యార్థు లకు గణితంపై అవగాహన కల్పించారు. అనంతరం చదరంగం పోటీలు నిర్వహించారు. పంచతంత్ర కథలు పుస్తకాలు చదివించారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది సయ్యద్ అహ్మద్, రాజేంద్రప్రసాద్,రాంబాబు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## చింతలనర్వలో 'గడపగపకూ మన ప్రభుత్వం'

సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎంఎల్ఎ రక్షణనిధి

**ప్రజాశక్తి - గంపలగూడెం** : వైసిపిలో స్వార్థ రాజకీయాలు ఉండవని తిరువూరు శాసనసభ్యుడు కొక్కిలిగడ్డ రక్షణ నిధి తెలిపారు. శనివారం మండలంలో చింతల నర్వ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్ని సంక్షేమ పథకాలు స్వార్థం లేకుండా, మతం లేకుండా, కులం లేకుండా, అందజేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాలకు అన్ని వర్ణాలకు తమ ప్రభుత్వం మాత్రమే సంక్షేమ పథకాలను అందజేస్తుందని వివరించారు. ఈ సందర్భంగా ప్రతి గడపకు తిరుగుతూ, ప్రభుత్వం ద్వారా అందజేసిన వివిధ సంక్షేమ పథకాల నగదు వివరాలను కరపత్రం ద్వారా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ గోగులమూడి శ్రీలక్ష్మి, జడ్పిటిసి కే శామ్యూల్, సర్పంచ్ గద్దల జాను కోటయ్య, ఎంపీటీసీ జొన్నలగడ్డ మేరీ శాంతకుమారి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ

ప్రజాశక్తి-ఘంటసాల : శ్రీకాకుళం గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కొంత కాలంగా మార్కెట్లో మొక్కజొన్న రేట్లు తక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులకు కనీస మద్దతు ధర పొందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం క్వింటాలుకు రూ.1962ల చొప్పున నాణ్యత ప్రమాణాలకు అను గుణంగా ఉన్న పంటను మార్క్ఫెడ్ వారు ఆయా రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేశారన్నారు. అకాల వర్షాల వల్ల మొక్కజొన్న పంటకు జరిగిన నష్టం వివరాలు కూడా క్షేత్రస్థాయి అధికారుల నుండి తీసుకున్నామని, ప్రస్తుతం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన తర్వాత బయట మార్కెట్లో ధరలు పెంచటం జరిగిందన్నారు. మండలంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రం సేవలను రైతులు వినియోగించు కోవాలని తెలియజేసారు. అనంతరం రైతులకు 50 రాయితీపై జీలుగ, పిల్లిపెసర, జనుము విత్తనాలు సరఫరాను ప్రారంభించారు. నియోజకవర్గంలోని రైతాంగానికి కావలసిన పచ్చిరొట్ట విత్తనాలను అన్ని రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, ఘంటశాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, వైస్ ఎంపిపి కుంపటి నాగేంద్ర బాబు, ఏడిఏ శ్యామల, తహశీల్దారు బి.రామానాయక్, మండల వ్యవసాయ అధికారి కే.మురళీ కృష్ణ, తెలుగురావుపాలెం, చిట్టూర్పు సర్పంచ్ లు రాచూరి ప్రసాద్ బాబు, గూడపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని సత్కరిస్తున్న దృశ్యం

## టెన్త్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి సత్కారం

ప్రజాశక్తి-ఉయ్యూరు : పదవ తరగతి పరీక్షల్లో 583 మార్కులు సాధించి మండలస్థాయి ప్రభుత్వ పాఠశాల ల్లో ప్రథమ స్థానంలో నిలిచిన గుణాభిరామరాజు ఆదర్శ ప్రాయుడుగా నిలిచారని మండల విద్యాశాఖ అధికారి పద్మారాణి, శ్రీజగదంబ సమేత సోమేశ్వరస్వామి ఆలయ చైర్మన్ చిందాకుటుంబరాజు ప్రస్తుతించారు. స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థి గుణా భిరామరాజు మార్చిలో జరిగిన పదవతరగతి పరీక్షల్లో 583 మార్కులు సాధించి మండల ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలవగా కుటుంబరాజు ఆధ్వర్యంలో పాఠ శాల ఆవరణలో శుక్రవారం దుశ్శాలువాతో సత్కరించి వెయ్యి రూపాయల నగదు బహుమతి అందజేశారు. తదుపరి విద్యకు అవసరమైన పుస్తకాలకు ఆర్థిక సాయం అందజేస్తానని హామీ ఇచ్చారు. హెచ్ఎం శారద, ఉపాధ్యాయులు గుణాభిరామరాజు అతని తల్లితండ్రులు సుధాకర రాజు, రాజీలను అభినందించారు.

## ఆసక్తికరంగా క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-మోపిదేవి : ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల స్థాయిలో మోపిదేవి జిల్లా పరిషత్ హై స్కూల్ క్రీడా ప్రాంగణంలో జరుగుతున్న టెన్నిస్ బాల్, క్రికెట్ పోటీలు ఆసక్తికరంగా సాగుతున్నాయి. ఎంకేపి ఆటో ఫైనాన్స్ నిర్వాహకులు మలిశెట్టి శ్రీనివాసరావు, సాయి మేఘన చికెన్ సెంటర్ నిర్వాహకులు కారుమూరి శివ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలలో భాగంగా శు క్రవారం ఉదయం బాపట్ల జిల్లా చెరుకుపల్లి జట్టు, చల్లపల్లి మండలంలోని రాముడుపాలెం జట్టు తలపడగా, చెరుకుపల్లి జట్టు విజయ ఢంకా మోగించింది. తొలుత బ్యాటింగ్ చేసిన చెరుకుపల్లి జట్టు నిర్ణీత 12 ఓవర్లకు 9 వికెట్లు కోల్పోయి 154 పరుగులు చేసింది. రాముడు పాలెం జట్టు నిర్ణీత 12 ఓవర్లకు గాను ఆరు వికెట్లు కోల్పోయి 58 పరుగులు మాత్రమే చేయగలిగింది. చెరుకుపల్లి జట్టుకు చెందిన పుప్పాల గోపి ( ప్రగ్యం గోపి ) 41 పరుగులు చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును గెలుపొందగా, గొరిపర్తి యేసుబాబు మెమెంటోను అందించారు.

# కోర్టు నిర్మాణానికి స్థలం కేటాయింపు : ఎంఎల్ఎ

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ సారథి

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఉయ్యూరులో కోర్టు నిర్మాణానికి అవసరమైన స్థల కేటాయింపుతో పాటు పట్టణ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. ఉయ్యూరులో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటై పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శు క్రవారం స్థానిక నేషనల్ లాడ్జి మీటింగ్ హాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సారథి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. ఈసందర్ భంగా మాట్లాడుతూ ఉయ్యూరులో కోర్టు ఏర్పాటు చేయడం వల్ల ఉయ్యూరు పరిసర మండలాల ప్రజలకు దూరాభారం తగ్గి ఎంతో ప్రయోజన కరంగా ఉందన్నారు. రైతులు, అధికారులతో మాట్లాడి వ్యవసాయ మార్కెట్ కమి టీ ఆవరణలో కోర్టు నిర్మాణానికి అవసరమైన స్థలం కేటాయింపుకు కృషిచేస్తానని హా మీఇచ్చారు. కోర్టు ఏర్పాటుకు కృషిచేసిన ఎమ్మెల్యే సారథి ఉయ్యూరు అభివృద్ధికి బాట లువేశారని అసోసియేషన్ అధ్యక్షుడు కాగిత గోపీచంద్, జనరల్ సెక్రటరీ ఎల్ వసు . దా రాణి, ఉపాధ్యక్షుడు పల్లి అశోక్ కుమార్ కొనియాడారు. ఈసందర్భంగా బార్ అసో సియేషన్ సారథిని ఘనంగా సన్మానించింది. అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు హెచ్ఎస్ఎ న్వి ప్రసాద్, మాదాల ప్రసాదరావు, కె. గీతాంజలి పాల్గొనగా జి. కృష్ణకు మార్ అధ్యక్షత వహించారు.

## సిపిఎం నేతల ముందస్తు అరెస్ట్

ప్రజాశక్తి-గన్నవరం : ప్రజా సమస్యలపై చలో అమరావతి పిలుపుకు ప్రజలను ఉపాధి కూలీలను సమీకరించి అమరావతిలో ధర్నాకు వెళ్ళొద్దని వెళితే చట్టపరమైనటువంటి చర్యలు తీసుకుంటామని ముం దస్తుగా ఉంగుటూరు పోలీసులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అజ్మీర వెంకటే శ్వరరావుకు అరెస్టు నోటీసును అందించారు. అదేవిధంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కళ్ళం వెంకటేశ్వరరావును గన్నవరం పోలీసులు అరెస్టు చేశారు. సాయంత్రం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

# ఉపాధి కూలీలకు వేతనం రూ.600 ఇవ్వాలి



ప్రజాశక్తి-గన్నవరం : ఉపాధి కూలీలకు రోజు వేతనం 600 వచ్చేలా చూడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం గన్నవరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలో ఉపాధి కూలీలతో కలిసి పంచాయతీ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఉపాధి కూలీలకు కనీస వేతనం రావడం లేదని,పనిచేసే చోట మౌలిక సదుపాయాలు ఉండడం లేదని చెప్పారు.వేసవి ఎండలు అధికంగా ఉన్న దష్ట్యా మంచినీటి సదుపాయంతో పాటు మజ్జిగ కూడా అందించాలని ఆంజనేయులు కోరారు.ముఖ్యంగా పలుగు, పారలు ఇవ్వాలని, షామియానా ఏర్పాటు చేయాలని, 200 రోజులు పని దినాలు వచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బెజవాడ తాత అబ్బాయి, కే వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - మచిలీపట్నంఅర్బన్ : రాజీమార్గమే రాజమార్గము అనే సూక్తిని గుర్తించి విలువైన సమయం, ధనం వధా చేసుకోకుండా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ పి జాషువ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏడాదిలో నాలుగు సార్లు నేషనల్ లోక్ అదాలత్ జరుగుతుందని, నేషనల్ లోక్ అదాలత్‌లో ఎలాంటి ఖర్చు లేకుండా కక్షిదారులకు సత్వర న్యాయం, రాజీమార్గంతో కేసులు పరిష్కరించటానికి ఒక మంచి అవకాశం అన్నారు. వివిధ కారణాలతో కేసులను రాజీ చేసుకుని, ప్రశాంత జీవితం గడిపే అవకాశం లోక్ అదాలత్ కల్పిస్తుందని తెలిపారు. పెండింగ్లో ఉన్న కేసులు పరిష్కారమే ధ్యేయంగా జరుగుతున్న లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా కేసులు రాజీ కుదుర్చుకోవాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. లోక్ అదాలత్ లో పరిష్కరించ దగిన కేసులు సామరస్యంగా పరిష్కరించు కోవాలని కోరారు. చిన్న చిన్న కారణములతో జరిగిన తగాదాలు, క్షణిక ఆవేశంలో విచక్షణ కోల్పోయి నమోదు చేయబడ్డ కేసులే ఎక్కువగా ఉన్నాయని, రాజీతో పరిష్కరించు కోవాలని హితవు పలికారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం

ప్రజాశక్తి- పెడన : గొడపాలెం జింజే రు గ్రామము నుండి 10 వ తరగతి పరీక్షల లో ఉత్తమ ఫలితాలు సాధి ంచిన విద్యార్థులకు మన ఊరు-మన అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మాన కార్యక్రమం గొడపాలెం జింజేరులో గురువారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెడన ఎస్ఐ రవి చంద్ర విచ్చేసి విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు అందచేసి వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులను ఉదేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేమూరి సత్యనారాయణ, మన ఊరు-మన అభివృద్ధి కమిటీ ప్రతినిధులు తాతా విఠల్, పామర్తి రాముడు,మట్టా వెంకన్న,కట్టా ఏడుకొండలు, హరికృష్ణ, గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గున్నారు.

## 104 ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-పెదపారుపూడి : 104 ను ప్రభుత్వం నేరుగా నిర్వహించాలని, 104 ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర పిలుపుమేరకు మండల కేంద్రమైన పెదపారుపూడిలో ఆరవ రోజు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.ఆర్. ఫణికుమార్ మాట్లాడుతూ 104 ఉద్యోగులకు పెండింగులో ఉన్న రెండు నెలల బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని, బఫర్ ఉద్యోగులకు బకాయి ట్రావెలింగ్ అలయన్స్ వెంటనే చెల్లించాలని, బదిలీ సౌకర్యం కల్పించాలని, మూడు నెలలకు ఒకసారి ఉద్యో గులు యాజమాన్య ప్రతినిధులతో ఎంప్లాయిస్ గ్రీవెన్స్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. వెంకట తేజ తదితరులు పాల్గొని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులకి వినతిపత్రం అందించారు.

# అర్జీదారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి

● మచిలీపట్నం డిఎల్‌డిఓ పద్మ

ప్రజాశక్తి-ఘంటసాల : మండలంలోని ఆయా సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని మచిలీపట్నం డిఎల్‌డిఓ పద్మ సూచిం చారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో చల్లపల్లి, ఘంటసాల మండలాలకు చెందిన సచివాలయాల గ్రేడ్ - 5, వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డిఎల్డివో పద్మ మాట్లాడుతూ సాంకేతిక పరమైన విషయాలపై సచివాలయ ఉద్యోగులు నైపుణ్యతను పెంపొందించుకోవాలని తెలిపారు. అర్జీ దారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. స్పందనలో వచ్చే ప్రతీ అర్జీని పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు. అర్జీ దారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కెవి.సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ద్వారా పలు సంక్షేమ పథకాలను అందిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేలా పూర్తిస్థాయిలో బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. తహసీల్దార్ బి.రామా నాయక్ సచివాలయాల ద్వారా ఉద్యోగులు ఉత్తమ సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ హేమ ప్రకాష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎల్‌డివో పద్మ

# నర్సుల సేవలు ప్రశంసనీయం : కలెక్టర్

**ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ**

ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో ప్రాణాలను సైతం లెక్కచేయక వైద్యరంగంలో రోగులకు సేవలందిస్తూ వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకువస్తున్న నర్సులు ప్రశంసనీయులని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. అంతర్జాతీయ నర్సింగ్ డే సందర్భంగా స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ప్రభుత్వ ఆసుపత్రి నర్సులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ వైద్యరంగంలో నర్సులు అందిస్తున్న సేవలను ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రశంసిస్తూ మరింతగా ప్రోత్సహించేందుకు కృషి చేస్తోందన్నారు. వైద్య రంగం ద్వారా సేవలందించే వారిలో సగానికి పైగా నర్సులే ఉన్నారన్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో నర్సులు పోషించిన పాత్ర మరువ లేనిదన్నారు. నర్సులు వారి ప్రాణాలనే కాకుండా కుటుంబ సభ్యుల ప్రాణాలను సైతం పనంగా పెట్టి లక్షలాధి మంది కోవిడ్ రోగుల ప్రాణాలను కాపాడారు. 1820 సంవత్సరంలో ఇటలీలో జన్మించిన ఫ్లోరెన్స్ నైటింగేల్ లండన్‌లోని మహిళ ఆసుపత్రిలో సూపరిండెంట్‌గా పనిచేస్తూ క్రిమియా యుద్ధ సమయంలో టర్కీలో గాయపడిన సైనికులకు సేవలు అందించడానికి నర్సుల బృందానికి నేతృతం వహించిందన్నారు. ప్రపంచంలో మొట్టమొదటి నర్సుల శిక్షణ కళాశాలను స్థాపించారన్నారు. ఆమె సేవలను గుర్తించిన ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ నర్సెస్ సంస్థ 1965 సంవత్సరం నుండి నైటింగేల్ పుట్టిన రోజైన మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా ప్రకటించిందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తూ అలుపెరగని సేవలు అందిస్తున్న ప్రతి నర్సు నైటింగేల్ తో సమానం అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సేవలందించేందుకు కుటుంబ సభ్యులే ముందుకు రాని ఈ కాలంలో కన్న తల్లిదండ్రులకంటే మిన్నగా హత్తున చేర్చుకుని ప్రేమ, అప్యాయతలతో పలకరిస్తూ కుటుంబంలో ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికి చిరునవ్వుతో సేవలందించడం నర్సింగ్ వృత్తి చేస్తున్న వారికి సాధ్యం అన్నారు. అటువంటి వారిని సత్కరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. ప్రభుత్వ దంత వైద్యశాల, ప్రభుత్వ జనల్ ఆసుపత్రి, ఇబ్రహీంపట్నం, చందర్లపాడు, వత్సవాయి, గంపలగూడెం, కంచికచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సేవలందిస్తున్న కె.శివలీల, బి విజయశ్రీ, కె.రత్నకుమారి, బి.కె.అంజలి, సిహెచ్‌వి కృపాసమాధానం, పి వలయశ్రీ, యం మేరి కుమారి, డి మౌలికలను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్‌వో డా. యం సుహాసిని, సూపరింటెండెంట్ డా. సౌభాగ్యలక్ష్మి, డిప్యూటి డియంహెచ్‌వో డా. నళినిదేవి, జిల్లా టిబి మెడికల్ ఆఫీసర్ డా. పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని
## భవన నిర్మాణ కార్మికుల నిరసన

**ప్రజాశక్తి-విజయవాడ:** భవన నిర్మాణ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, వీటి పరిష్కారానికి పోరాటమే మార్గమని సిఐటియు సెంట్రల్ సిటీ అధ్యక్షులు కె దుర్గారావు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 1214 సర్క్యులర్ రద్దు చేసి, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు కొనసాగించాలని కోరుతూ కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో బిఎస్ఎన్ఎల్ చుట్టుగుంట సెంటర్‌లో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిర్మాణ కార్మికులకు పనులు తగ్గిపోయి పక్క రాష్ట్రాలకు వలస పోతున్నారని అన్నారు. జీవో నెంబర్ 17 విడుదల చేసి సంక్షేమ బోర్డుతో ఉన్న కార్మికుల డబ్బులను వేల కోట్ల రూపాయలు రాష్ట్ర సిఎం వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి దొడ్డి దారిన దారి మళ్లించారని అన్నారు. ఇప్పటికయినా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పని చేయించాలని, పెండింగ్ క్లయిమ్‌లు పరిష్కరించాలని, నిలిపివేసిన పథకాలను కొనసాగించాలని, ఇసుక, సిమెంటు, స్టీలు, తదితర నిర్మాణం మెటీరియల్ ధరలు తగ్గించడానికి చర్యలు చేపట్టాలని,నిర్మాణరంగంలో పనిచేసే కార్మికులకు పెన్షన్, పిల్లలకు స్కాలరషిప్, పక్క ఇల్లు ఇల్లు నిర్మాణాలు కు లోన్లు వంటి పథకాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ కార్యదర్శి యం.బాబురావు. సెంట్రల్ సిటీ బిల్డింగ్ రంగం సహాయ కార్యదర్శి యన్.పవన్ కుమార్.కమిటీ సభ్యులు నాగార్జున, రాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల తీరుపై ఆందోళన

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలోని మినీ ఇండోర్ సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ అధికారుల తీరుపై వార్డు ప్రజలతో కలిసి 1వ వార్డు కౌన్సిలర్ సామినేని మనోహర్ శుక్రవారం ధర్నాకు దిగారు. మూడు సంవత్సరాల నుండి శివగంగ కాలనీలో ఓల్టేజ్ సమస్య ఉందని అధికారుల దృష్టికి తీసుకొని వచ్చినా సమస్యను పరిష్కరించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అక్కడికి చేరుకున్న మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అధికారులతో మాట్లాడి ఈ నెల 17వ తేదీలోగా సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పేరం సైదేశ్వరావు, గుంజ నరసయ్య, కారం శ్రీను, షేక్ జాని, షేక్ ఈసావలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణపై అవగాహన

**ప్రజాశక్తి-విజయవాడ:** తరుచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలపై వాహనదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని రహదారి భద్రతా కమిటి చైర్మన్, జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.రహదారి భద్రతా కమిటీ సమావేశాన్ని నగరంలోని కలెక్టరేట్ నుండి శుక్రవారం కమిటి చైర్మన్, జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు రవాణా, పోలీస్, ఆర్అండ్‌బి, రెవెన్యూ, నగరపాలక సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ, జాతీయ రహదారుల అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తరచు ప్రమాదాలు జరుగుతున్న 111 ప్రదేశాలను గుర్తించడం జరిగిందన్నారు. ఆయా ప్రదేశాలలో ఇప్పటివరకు జరిగిన ప్రమాదాల సంఖ్యను డిస్‌ప్లే బోర్డు ద్వారా ప్రదర్శించాలని తద్వారా వాహనదారులు అప్రమత్తంగా ఉంటారన్నారు. ఈ ఏడాది జనవరి నుండి ఏప్రిల్ వరకు 115 ప్రాణాంతక ప్రమాదాలు జరగగా 120 మంది ప్రాణాలను కోల్పోవడం జరిగిందన్నారు. జరిగిన ప్రమాదాలపై రవాణా, పోలీస్, ఆర్అండ్‌బి, వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ, జాతీయ రహదారుల అధికారులు సంయుక్తంగా విశ్లేషించి ప్రమాదానికి అసలు కారణాలపై లోతైన అద్యయనం చేసి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో పాదచారులు తరుచు ప్రమాదాలకు గురి కావడం జరుగుతుందని దీనిని నివారించేందుకు నగరపాలక సంస్థ అధికారులు ఫుట్‌పాత్ లపై అక్రమణలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు.

## సిఎంను కలిసిన ప్రవీణ్

**ప్రజాశక్తి-విజయవాడఅర్బన్:** దళిత క్రైస్తవులకు అండగా ముఖ్యమంత్రి నిలిచారని, దళిత క్రైస్తవుల సమస్యను అసెంబ్లీలో పెట్టారని ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ యలమంచిలి ప్రవీణ్ అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసి పలు సమస్యలను ప్రస్తావించినట్లు తెలిపారు. గతంలో ఏప్రభుత్వం చేపట్టని విధంగా దళిత క్రైస్తవుల సమస్యను అసెంబ్లీలో ప్రవేశపెట్టడంతో పాటు బిల్లుని కూడా పాస్ చేశారని గుర్తుచేశారు. అలాగే 25వేల మంది పాస్టర్లకు గౌరవ వేతనం రావడం లేదని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, వారందరికీ గౌరవ వేతనం వచ్చే విధంగా చర్యలు తీసుకున్నారని ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## 14 నుండి చదరంగంపై శిక్షణ

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** ది విజయవాడ చదరంగం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ జిల్లాలోని వివిధ ప్రాంతాలలో వేసవి చందరంగం శిక్షణా తరగతులను ఈ నెల 14 నుండి ప్రారంభించనున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శిలు ఎం.డి. అక్బర్ పాషా, మందుల రాజీవ్ తెలిపారు. చదరంగం శిక్షణా తరగతులు ఈ నెల 14వ తేదీ నుండి జూన్ 11వ తేదీ వరకు అన్ని ప్రాంతాల్లో చదరంగం అభివృద్ధి కొరకు జిల్లా శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. చదరంగం నేర్చుకోవడం వల్ల విద్యార్థులలో తెలివితేటలు, జ్ఞాపకశక్తి, పట్టుదల, క్రమశిక్షణతో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లోనూ విజయం సాధిస్తారన్నారు. శిక్షణకు ఒన్‌టౌన్‌లోని తెలప్రోలు రాజా హైస్కూల్, పటమటలోని గేట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, వివరాలకు 9246 181858, భవానీపురంలోని శ్రీ దేశు సుబ్బారావు వెంకట నాగరత్నమ్మ, వాసవి కళ్యాణ మండపం 8985 063004, మైలవరంలోని వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్ 9391 378877, ఇబ్రహీంపట్నంకు సంబంధించి సెక్యూరిటీ కాలనీలో 89192 16527, అజిత్‌సింగ్‌నగర్‌లోని రామకృష్ణ చెస్ అకాడమి 99486 79397, గవర్నరుపేటలోని అమ్మనా ఎస్టేట్స్‌లో 9849971791లకు సంప్రదించాలన్నారు. ఈ వేసవి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని చందరంగం పోటీలలో పాల్గొని రేటింగ్ సంపాదించుకోవడం ద్వారా ఉచిత విద్య, ఉద్యోగ, అవకాశాలను పొందవచ్చుని తెలిపారు.

## కంప్యూటర్ కోర్సులకు ఆదరణ

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** కంప్యూటర్ రంగ కోర్సులకు మంచి డిమాండ్ ఉందని, కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు అన్ని రంగాలలో అవకాశం ఉంటుందని ప్రాగ్మాటిక్ సిస్టమ్స్ ఇన్ కార్పొరేషన్ వ్యవస్థాపకులు గుజవర్తి భరత్ కుమార్ అన్నారు. పి.బి. సిద్దార్ధ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 'విభావా-2023' సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేడుకలను భరత్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నేడు అన్ని రంగాలలో కంప్యూటర్‌దే ప్రదాన పాత్ర అన్నారు.అందుకే కంప్యూటర్ రంగాన్ని ఎంచుకున్న విద్యార్థులకు భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కంప్యూటర్ రంగం ఎంచుకున్న విద్యార్థులకు మంచి అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులలో స్కిల్స్‌ను పెంపొందించుకునేందుకు ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. ముఖ్యంగా ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లో పట్టు సాధించి సమస్యలను పరిష్కరించుకునే నైపుణ్యం, సృజనాత్మకతను పెంచకుని బంగారు భవిష్యత్తుకు బాట వేయాలని కోరారు. నైపుణ్యం కలిగిన వ్యక్తులకు ఉద్యోగ భద్రత ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మకతను

మాట్లాడుతున్న భరత్‌కుమార్

పెంపిందించడంతో పాటు భవిష్యత్తులో మంచి రంగాన్ని ఎంచుకునేందుకు తమ కళాశాల వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఇందులో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగ అధిపతి డాక్టర్ టి.ఎస్. రవి కిరణ్ మాట్లాడుతూ తమ కళాశాల పిజి కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన విభావ సాంస్కృతిక కార్యక్రమానికి విద్యార్థుల నుండి పెద్ద స్థాయిలో స్పందన లభించిందన్నారు. పి.జి. కంప్యూటర్ సైన్స్ ( ఎంసిఎ), ఎంయస్సీ కంప్యూటర్ సైన్స్, ఎంటెక్ కంప్యూటర్ సైన్స్ , ఎంఎస్సీ డేటా సైన్స్ చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు టెక్నికల్ క్విజ్, పేపర్ ప్రజంటేషన్, కోడింగ్ అండ్ డీకోడింగ్, ప్రాజెక్టుఎక్స్‌పో , ఈవేస్ట్ మేనేజ్‌హెంట్, వీడియోగ్రఫీ, గ్రూప్ డ్యాన్స్ వివిధ విభాగాలలో పోటీలను నిర్వహించారు.

## టాటా పెన్షన్ ప్లాన్ విడుదల

**ప్రజాశక్తి-విజయవాడఅర్బన్:** ప్రముఖ జీవిత బీమా కంపెనీలలో ఒకటైన టాటా ఏఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతిష్టాత్మకమైన గ్యారెంటీ పెన్షన్ ప్లాన్‌ను విడుదల చేసినట్లు సంస్థ ప్రతినిధి రాజశేకరన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే విధంగా వివిధ రకాలైన ప్లాన్‌లను రూపొందించడంలో టాటా లైఫ్ సంస్థ ముందుంటుందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రవేశపెట్టిన ఫార్ట్యూన్ గ్యారెంటీ పెన్షన్ ప్లాన్ ఎంతో మందికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఇందులో అత్యధిక యాన్యుటీ రేట్లు, మరణ ప్రయోజనాలు, వంటివి ఉటంటాయన్నారు. ముఖ్యంగా ప్రతి కుటుంబానికి గోల్డెన్ ఇయర్స్‌లో ఆర్థిక స్వేఛ్చను ఎలాంటి ఇబ్బందులు లేకుండా పొందే అవకాశం కల్పిస్తుందని తెలిపారు.

## బియ్యం వితరణ

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** నిర్విరామంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్‌కు ఇంటూరి సురయ్య రామతులసమ్మ ల పేరున వారి కుమారులు ఇంటురి రంగనాయకులు, ఇంటురి జయగోపాల్ 50 కేజీల బియ్యం బస్తాలు పది అన్న క్యాంటీన్ కు వితరణగా విజయవాడ పార్లమెంటరీ అధ్యక్షులు శ్రీ నెట్టెం రఘురాం, నియోజకవర్గ ఇంచార్జి శ్రీరామ్ రాజగోపాల్ ల చేతుల మీదుగా అన్న క్యాంటీన్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ సాయిప్రసాద్, గింజుపల్లి రమేష్, యానాల గోపీచంద్, కర్రీ చిన్న, పద్మనాభుని కుటుంబరావు, కొండపల్లి వెంకన్న, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా వేసవి విజ్ఞాన శిబిరాలు

**ప్రజాశక్తి-గంపలగూడెం**

వేసవి విజ్ఞాన శిబిరాలు గంపలగూడెంలో శుక్రవారం నాలుగో రోజు కొనసాగాయి. గంపలగూడెం, పెనుగొలను గ్రంథాలయాల్లో విద్యార్థులను సమీకరించి వివిధ కథలు నేర్పించడం, చెప్పించడంతో పాటు లెక్కలను సులువుగా చేసే విధానాన్ని నేర్పిస్తున్నట్లు తెలిపారు. పెనుగొలనులో ఉపాధ్యాయులు టి నాగరాజు ఈ విషయమై శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ఇన్చార్జిలు జ్యోతిర్మయి, సుంకర నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు కనీస వేతనం ఇవ్వాలి

ప్రజాశక్తి-ఉయ్యూరు

వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 200 పని దినాలు కల్పించాలనీ, రోజువారీ వేతనం రూ.600 ఇవ్వాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆకవరపు తిరుపతయ్య కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. ఉయ్యూరు మండల పరిధిలోని ముదునూరు గ్రామంలో వ్యవసాయ కార్మికులతో సంతకాలు సేకరించి గ్రామ సచివాలయ అధికారికి అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడంలో ఘోరంగా విఫలం చెందిందని విమర్శించారు. ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు కనీస వసతులు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. పని ప్రదేశాల్లో త్రాగునీరు, మజ్జిగ టెంట్, మెడికల్ కిట్టువంటి వసతులు సమకూర్చడం లేదన్నారు. వ్యవసాయ కార్మికులకు పలుగు, పారలు వంటి పనిముట్లు ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. ఉపాధి కార్మికుల సమస్యలపై ఈనెల 23న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.రాజేష్, ఐద్వా జిల్లా నాయకురాలు బి.కీర్తి, రవి, మేట్లు బాయమ్మ, డేవిడ్, జాలేశ్వరావు, కోటేశ్వరరావు, అనూష తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

## నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక లయన్స్ సేవా భవనంలో శుక్రవారం పోలవరపు రాధాకృష్ణమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యుల సహకారంతో 120 మంది నిరుపేదలకు అన్నదానం నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సింగంశెట్టి ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు పి.విజయ్‌బాబు, ఎం.శ్రీరామ్మూర్తి, ఎస్.వరధామయ్య, ఫణిగోపాల్, జంగం మోహనరావు, పి.వెంకట్రావు, వి.బాపయ్య, రవీంద్ర, బొర్రా నాగేశ్వరరావు, దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అన్నదానంలో పాల్గొన్న క్లబ్ ప్రతినిధులు

## 104 ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-గన్నవరం

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర పిలుపులో భాగంగా శుక్రవారం గన్నవరంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. 104ను ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని, 104 ఉద్యోగుల పెండింగ్‌లో ఉన్న రెండు నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, పిఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. బఫర్ ఉద్యోగులకు బకాయి ట్రావెలింగ్ అలవెన్స్ వెంటనే చెల్లించాలని బదిలీల సౌకర్యం కల్పించాలని, మూడు నెలలకు ఒకసారి ఉద్యోగులు యాజమాన్య ప్రతినిధులతో ఎంప్లాయిస్ గ్రీవెన్స్ నిర్వహించాలని పేర్కొన్నారు. సంఘం కృష్ణాజిల్లా కోశాధికారి బి.సుబ్బారావు (డ్రైవర్) ఉమా(డిఇఒ), ప్రదీప్ (డ్రైవర్) పాల్గొన్నారు.

నిరసనలో పాల్గొన్న ఉద్యోగులు

మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

జిల్లాలో పర్యావరణ పరిరక్షణ కోసం స్వచ్ఛభారత్ వంటి పలు కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టేందుకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజితా సింగ్, డిఆర్ఒ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో పర్యావరణ పరిరక్షణ, ధాన్యం, మొక్కజొన్న సేకరణ, స్పందన, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలు చేపట్టాలని మార్గదర్శకాలు జారీ చేశాయన్నారు. సముద్రతీరాలను పరిశుభ్రంగా ఉంచాలని, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టాలని, మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు పలు పర్యావరణ హిత కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందన్నారు. ప్రత్యేక పోర్టల్ కార్యక్రమాల ఫోటోలు అప్లోడ్ చేయాలన్నారు. గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించే చర్యలను చేపట్టాలన్నారు. ఈనెల 21న మంగినపూడి సముద్రతీరంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలో గురువారం 125 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోళ్లు జరిగాయన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో దెబ్బతిన్న మొక్కజొన్న, జొన్న పంటల నష్టం వివరాలను నూటికి నూరు శాతం ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. జిల్లాలో సేకరించిన ధాన్యానికి బిల్లుల చెల్లింపులను మూడు, నాలుగు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. ఇప్పటివరకు రూ.38 కోట్ల ధాన్యం సేకరణ కోసం రైతులకు చెల్లించారన్నారు. ఇంకా దాదాపు రూ.23 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. గురువారం మచిలీపట్నం డివిజన్లో రూ.2.20 కోట్లు, గుడివాడ డివిజన్లో రూ.1.74 కోట్లు, ఉయ్యూరు డివిజన్లో రూ.70 లక్షలు చెల్లించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, తహసిల్దార్లు తదితర క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనం పరిశీలన

ప్రజాశక్తి-ఉంగుటూరు

ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహనరెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాలను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో శేషగిరిరావు కోరారు. ముక్కపాడులో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాన్ని శుక్రవారం ఆయన ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శేషగిరిరావు మాట్లాడుతూ గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ ఆలోచన మేరకు ఉంగుటూరు మండల పరిధిలోని ముక్కపాడు గ్రామంలో అసంపూర్తిగా ఉన్న వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌కు మండల పరిషత్ నిధులు రూ.4 లక్షలు కేటాయించామన్నారు. నిధులు మంజూరుపై ఎంపిడిఒను పంచాయతీ కార్యదర్శి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం.అమీర్ బాషా, ఇఒ (పిఆర్ అండ్ ఆర్డీ), పంచాయతీ కార్యదర్శి డి.రేవతి, ఎంఎల్‌హెచ్‌పి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వై.కేశవరావు

## నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి : కేశవరావు

**కంకిపాడు :** అకాల వర్షాలతో కంకిపాడు మండల పరిసర ప్రాంతాల్లో పసుపు, మొక్కజొన్న, జొన్న, అరటి, తమలపాకులు తదితర పంటలు నష్టపోయిన రైతాంగానికి పరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.కేశవరావు డిమాండ్ చేశారు. ఎపి రైతు సంఘం కంకిపాడు మండల సమావేశం కంకిపాడులోని మండేపూడి నాగభూషణరెడ్డి భవనంలో పోతాబత్తిన దుర్గాప్రసాద్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు పసుపు,జొన్న, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. పసుపు మద్దతు ధర రూ.6850 ఉంటే వర్షాలకు ముందు నుంచే రూ.4000 నుంచి రూ.4500 వరకూ కొనుగోలు చేస్తున్నారన్నారు. వర్షాల తర్వాత కనీసం రూ.3000లకు కూడా కొనటం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. జొన్న, మొక్కజొన్న పంటలు కూడా కొనేనాథుడే కరువయ్యారన్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మొత్తం పంటను షరతులను సడలించి, మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. నష్టపరిహారం కోసం ఎన్యుమరేషన్ చేసి, రైతులను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు. వేసవిలో కాలువలను ఆధునీకరించి చివరి భూముల వరకు సాగునీరు పూర్తిస్థాయిలో అందేలా చూడాలని కోరారు. కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలోని మోదీ ప్రభుత్వం రైతు ఉద్యమం సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి వి.శివశంకర్, నాయకులు సిహెచ్ శ్రీహరి, యలమంచిలి నాగేశ్వరరావు, జి.వి.శాస్త్రి, కొండా రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిబిఎస్ఇ ఫలితాల్లో విఎస్ సెయింట్ జాన్స్ విజయదుందుభి

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరంలోని విఎస్ సెయింట్ జాన్స్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్ కుమార్ తెలిపారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పదో తరగతి విద్యార్థిని జి.రెబెక 486/500 మార్కులతో పాఠశాల మొదటి స్థానంలో నిలిచిందన్నారు. రెండోస్థానంలో ఆముదాల భార్గవ్ 486 మార్కులు సాధించారన్నారు. కె.స్టీఫెన్ పాల్ గణితంలో 100/100 మార్కులు సాధించాడన్నారు. ప్లస్ టు విద్యార్థులు 480/500 మార్కులతో ఎస్. హీరారెడ్డి మొదటి స్థానం, 470/500 మార్కులతో వి.హృదయాక్షిత రెండోస్థానంలో నిలిచారని చెప్పారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను రెవ.బ్రదర్ జిమ్మీ కురియాకోస్, రెవ.బ్రదర్. బి.జోసఫ్, ఉపాధ్యాయులు అభినందించారు. కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించడం సాధ్యమని తమ విద్యార్థులు రుజువు చేశారని తెలిపారు.

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్‌కుమార్

## రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

### పమిడిముక్కల మండల వ్యవసాయాధికారి గణేష్‌రెడ్డి

ప్రజాశక్తి-పమిడిముక్కల

రైతులకు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు నిరంతరం కృషిచేస్తున్నామని పమిడిముక్కల మండల వ్యవసాయ అధికారి గణేష్‌రెడ్డి చెప్పారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. రైతు భరోసా కేంద్రాల్లోని ఉద్యోగులు రైతులకు అందుబాటులో ఉండి వారికి కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పనకు ప్రాధాన్యత ఇస్తారన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో రైతు భరోసా కేంద్రాలను సందర్శించి రైతులకు అవసరమైన సేవలు సరిగా అందుతున్నాయా లేదా గమనించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో మట్టి నమూనాలు నూటికి నూరు శాతం పరీక్షించి ఏ పంటలు వేయాలి ఏ ఎరువులు ఎంత వేయాలి అనే వివరాలను రైతులకు తప్పనిసరిగా తెలియజేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఎరువులు, విత్తనాలు ఆర్బికేలలో అందుబాటులో ఉండేలా సిద్ధం చేస్తామన్నారు. ఈ-పంట ఆన్లైన్ నమోదు కార్యక్రమం విజయవంతంగా జరిగిందన్నారు. మండలంలోని రైతు భరోసా కేంద్రాల్లో జీలుగ విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయన్నారు. వేసవికాలం దృష్ట్యా రైతులు జీలుగ విత్తనాలు నాటితే ఆ తర్వాత అవి ఎరువుగా వరి పంటకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. రబీ పంట తరువాత భూమిని ఖాళీగా ఉంచకుండా నవధాన్య సాగు పద్ధతిలో 32 రకాల విత్తనాలను కలిపి చల్లుకుని 45 రోజులు తర్వాత పశువుల మేతగా వినియోగించుకోవచ్చునన్నారు. లేదంటే భూమిలో కలిగి ఉండటం ద్వారా భూమిని సారవంతం చేయొచ్చునన్నారు. ప్రతి ఒక్క రైతు కేవలం కేవలం పచ్చి రొట్ట పైరులే కాకుండా పప్పు, నూనె, తీగ, దుంప, గడ్డి జాతి ఇలా అన్ని రకాల విత్తనాలను కలిపి చల్లుకొని భూసారాన్ని పెంచుకోవాలని సూచించారు.

నర్సింగ్ దినోత్సవ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ బి.వల్లి, ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రాధారమణశ్రీ, అక్కమ్మ, నిర్మలాబాయి

## ఘనంగా నర్సింగ్ దినోత్సవం

**ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :** నగరంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ నర్సింగ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో అతిథులుగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ నర్సింగ్ ప్రొఫెసర్ డాక్టర్ బి.వల్లి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రాధారమణశ్రీ, నర్సింగ్ సూపరింటెండెంట్ అక్కమ్మ, స్కూల్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ నిర్మలాబాయి పాల్గొన్నారు. "అవర్ నర్సింగ్ - అవర్ ఫ్యూచర్"పై వారు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఇంకా ప్రభుత్వ నర్సింగ్ కళశాల ఎన్‌ఎస్‌ఎస్ పిఒ కె.పద్మావతి, ఎపిఒ వై.వరలక్ష్మి, వైఎస్ ప్రిన్సిపాల్ బి.పద్మ, పి.విజయ, ముత్యాల నిర్మల మేరి, పి.రాణి, ఇతర అధ్యాపకులు, 100 మంది ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు చర్యలు : కలెక్టర్

**ప్రజాశక్తి - విజయవాడ :** తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలపై వాహనదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని రహదారి భద్రతా కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.

# చల్లపల్లి నారాయణరావు ఆశయ సాధనకు కృషి

### ప్రతినబూనిన సిపిఎం శ్రేణులు

చల్లపల్లి నారాయణరావు స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు, చల్లపల్లి, మోపిదేవి, కోడూరు మండలాల కార్యదర్శులు యద్దనపూడి మధు, బండి ఆదిశేషు, పోలాబత్తిన మోహనరావు, సీనియర్ నాయకులు యార్లగడ్డ సోమయ్య

**ప్రజాశక్తి - చల్లపల్లి :** భూ పోరాటయోధుడు చల్లపల్లి నారాయణరావు 73వ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం జరిగింది. స్థానిక చల్లపల్లి నారాయణరావు నగర్లోని ఆయన స్మారక స్తూపం వద్ద నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు యార్లగడ్డ సోమయ్య పూలమాల చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.రఘు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీశ్రేణులు చల్లపల్లి నారాయణరావు పోరాట పటిమను, ప్రాణత్యాగాన్నిస్మరించుకుని ఆయన ఆశయ సాధనకు కషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం చల్లపల్లి, మోపిదేవి, కోడూరు మండలాల కార్యదర్శులు యద్దనపూడి మధు, బండి ఆదిశేషు, పోలాబత్తిన మోహనరావు, సిపిఎం నాయకులు వాకారామచంద్రరావు, మేడిపల్లి వెంకటేశ్వరరావు, జంపాన రాంబాబు, అవనిగడ్డ సాంబశివరావు, బల్ల వెంకటేశ్వరరావు, రేవు రామలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో శ్రేణులకు శిక్షణా తరగతులు నిర్వహించారు.

### సుందరయ్య వర్ధంతి సందర్భంగా

## 20న 'నిత్యజీవితంలో వైజ్ఞానిక స్పృహ'పై స్మారకోపన్యాసం

**ప్రజాశక్తి - విజయవాడ :** పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా ఈనెల 20వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు స్మారకోపన్యాసం ఏర్పాటు చేసినట్లు మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె) ఒక ప్రకటనలో తెలిపింది. నగరంలోని రాఘవయ్య పార్కు సమీపంలో గల ఎంబివికె చక్కపల్లి పిచ్చయ్య ఆడిటోరియంలో జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్ డాక్టర్ దేవరాజు మహారాజు హాజరై "నిత్యజీవితంలో వైజ్ఞానిక స్పృహ" అంశంపై స్మారకోపన్యాసం చేస్తారని తెలిపింది. ఎబివికె ట్రస్ట్ చైర్మన్ పి.మధు అధ్యక్షత వహిస్తారని పేర్కొంది.

### తెలుగులో పరిపాలన సాగాలని

## 14న ప్రజా చైతన్య సభ

**ప్రజాశక్తి - విజయవాడ :** "తెలుగు రాష్ట్రాల్లో పరిపాలన తెలుగులో జరగాలని కోరుతూ ఈనెల 14వ తేదీ సాయంత్రం 5 గంటలకు నగరంలోని రాఘవయ్యపార్క్ సమీపంలోని ఎంబి విజ్ఞాన కేంద్రం 3వ అంతస్తులో ప్రజా చైతన్య సభ జరుగుతుంది. తెలుగు భాషోద్యమ సమాఖ్య ఆధ్వర్యాన మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం సౌజన్యంతో జరిగే ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవాధ్యక్షులు మండలి బుద్ధప్రసాద్, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాదరావు, ఎంబివికె ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎంపి పి.మధు, తెలుగు భాషోద్యమ సమాఖ్య కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ గుంటుపల్లి శ్రీనివాస్ పాల్గొంటారు. ఈ మేరకు సమాఖ్య గౌరవాధ్యక్షులు డాక్టర్ సామల రమేష్‌బాబు, అధ్యక్షులు గారపాటి ఉమామహేశ్వరరావు ఒక ప్రకటన విడుదల చేశారు.

**ప్రకటన**

మా క్లయింటు, M/s. Shriram Housing Finance Ltd. | Vijayawada వారి తరపున బ్రాంచిక్రెడిట్ మేనేజర్‌గారి వల్ల సంజాయిషీ పొందియిందు మూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా... విజయవాడ రూరల్ మండలం, ప్రసాదంపాడు గ్రామకాపురస్తులు బొకినాల (లేటు) రాజుగారి కుమారుడు, శ్రీ బొకినాలు జాన్ కోటయ్య (ఆధార్ నెం.6553 7571 6930)అనువారు ఈ దిగువ వుదహరించిన స్థిరాస్థిని తనఖాగా వుంచి ఋణ సదుపాయములు పొందుటకు మా క్లయింటు వారి వద్ద దరఖాస్తు చేసుకొనియున్నారు. సదరు బొకినాలు జాన్ కోటయ్య గార్కి దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి ది. 4/5/2017 తేదీన దస్తావేజు నెం. 2378/2017 గా గుణదల స॥రి॥ ఆఫీసులో రిజిస్టరు కాబడియున్న దఖలు దస్తావేజు రీత్యా వారి సోదర సోదరీమణులు అయిన (1) శ్రీమతి దేవపల్లి వజ్ర వసంతకుమారి (2) శ్రీమతి యలమాటి మేరి నిర్మల, (3) బొకినాల విజయకుమార్, (4) బొకినాల ప్రసాద్‌బాబుగారు వ్రాయించిన దఖలు దస్తావేజు ద్వారా సంక్రమించినదనిన్నీ, సదరు ఆస్థిపూర్వం వారి తండ్రిగారైన బొకినాల రాజుగార్కి పూర్వార్జితంగా సంక్రమించినదనిన్నీ సదరు బొకినాల రాజుగారు ది. 5/4/1997 తేదీన ఇన్‌టేస్టేటుగా మరణించినారనిన్నీ, వారసత్యరీత్యా సదరు బొకినాల రాజుగారి భార్య శ్రీమతి బొకినాల రాజేశ్వరిగార్కి మరియు వారి కుమార్లు కుమార్తెలకు సంక్రమించి అనుభవిస్తున్న దరిమిలా శ్రీమతి బొకినాల రాజేశ్వరిగారు ది. 6/12/2008 తేదీన మరణించినారనిన్నీ అందువల్ల వారి సదరు ఆస్థి బొకినాల జాన్ కోటయ్య, వారి సోదర సోదరమీమణులకు సంక్రమించినదనిన్నీ మా క్లయింటు వార్కి తెలిపియున్నారు. షెడ్యూలు ఆస్థి బొకినాల రాజుగార్కి పూర్వార్జితం ఆస్థి అని ఎటువంటి దస్తావేజులు లేవనిన్నీ. తేది 1993 లగాయతు బొకినాల రాజు గారి పేరుతో పన్ను రశీదులు మాత్రం వున్నట్లు మా క్లయింటు వార్కి తెలిపియున్నారు. కావున షెడ్యూలు ఆస్థి గురించిగాని, బొకినాల రాజు గారి వారసుల గురించిగాని, ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు కోర్టు జప్తులు, తనఖా వగైరాలు ఏమైన వున్నయెడల తగిన లిఖిత పూర్వక ఆధారములతో వ్రాత పూర్వకముగా, రిజిష్టరు పోస్టుద్వారా ఈ ప్రకటన వెలువడిన తేదీన లగాయతు 7 రోజులలోపు ఈ దిగువ చిరునామాకు తెలుపగలరు. గడువు దాటి వచ్చిన అభ్యంతరములు పరిగణనలోనికి తీసుకొనబడవనిన్నీ, మరియు ఎటువంటి అభ్యంతరములు రానియెడల సదరు ఆస్థి నిప్పేచిగల ఆస్థిగా పరిగణించి మా క్లయింటు వారి నిబంధనల మేరకు, ఋణ సదుపాయాలు మంజూరు ఏయుదరనిన్నీ తదుపరి వచ్చు క్లయిములు మా క్లయింటు వారిని బైండు చేయవనిన్నీ యిందుమూలముగా యావన్మందికీ తెలియ చేయడమైనది. షెడ్యూలు : కృష్ణాజిల్లా, (ప్రస్తుతం NTR జిల్లా) విజయవాడ తూర్పు రిజిస్ట్రారు వారి యిలాకా విజయవాడ, ప్రసాదంపాడు, డోరు. నెం. 10-112 (ప్లాను దాఖలా), పాత ఎసెస్‌మెంట్ నెం.434, 890, 1063 & 1332 =S.No 61/1 దాఖలా స్థిరాస్తికి హద్దులు. తూర్పు: పామర్తి రమేష్ వగైరాల ఆస్థి, దక్షిణం: పామర్తి రమేష్ వగైరాల ఆస్థి, పడమర: పంతగాని బాలస్వామి వగైరాల ఆస్థి, ఉత్తరం : పంచాయతీ బజారు. ఈ హద్దుల మధ్య చ॥గ॥ 145.2 (చ.మీ. 121.40) స్థలం అందలి బిల్డింగు, యావత్తు హక్కులతో సహా..."

విజయవాడ. **వలివేటి లక్ష్మీనారాయణ, యం. మల్లిఖార్జునరెడ్డి**
తేది:13-5-2023 అడ్వకేట్లు
20-4-17/1, గవర్నరుపేట, విజయవాడ - 520002

## మొదటి పేజీ తరువాయి

## సిఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

నుండి 3 కిలోమీటర్ల ప్రధాన కాల్వ మార్గంలో 22 లక్షల క్యూబిక్ మీటర్ల పూడికను డ్రెడ్జర్ల సహాయంతో ఇప్పటికే 70 శాతం తవ్వకం పనులు పూర్తయినట్లు వివరించారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పరిధిలో 28 ఎకరాలలో 23 భవనాలు నిర్మితమవుతున్నట్లు చెప్పారు. అందులో ఆక్షన్ హాల్, అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్, గేర్ కటింగ్, రెస్ట్ హౌస్, పోలీస్ స్టేషన్, పెట్రోల్ బంక్, రోజుకి 3 వేల ఐస్ బ్లాకులను తయారు చేసే ఐస్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్, క్యాంటీన్, తదితర భవనాలు ఈ ప్రాంగణంలో నిర్మితమవుతాయని చెప్పారు. డ్రెడ్జింగ్ పనులు 3.5 మీటర్ల లోతున, 10.50 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి తవ్వకం జరుగుతోందన్నారు. సముద్ర మొగకు దక్షిణం వైపు గల కష్ణా నది సిల్ట్ కారణంగా మొగ పూడికకు కారణం అవుతున్నదని, దీని నివారణకు దక్షిణం వైపు 1240 మీటర్లు, ఉత్తరం వైపు 1150 మీటర్ల పొడవైన గోడ నిర్మాణం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

**22న పనులు పోర్టు పనులు ప్రారంభం**

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి ఈ నెల 22న బందరు పోర్టు అభివద్ధి పనులను ప్రారంభించనున్న నేపథ్యంలో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేయాలని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి శుక్రవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా హార్బర్లు, పోర్టుల అభివద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ పాల్గొని బందరు పోర్టు, మచిలీపట్నం హార్బరు అభివద్ధి పనుల ప్రగతి వివరించారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ పనులు ఫేజ్-1 58.15 ఎకరాల్లో రూ.421.17 కోట్ల అంచనా వ్యయంతో ఒకేసారి 550 ఫిషింగ్ బోట్లు నిలిపే సామర్థ్యంతో చేపట్టిన పనులు శరవేగంగా జరుగుతున్నాయని, 54 శాతం పనులు పూర్తయ్యాయని అన్నారు. సముద్ర మొగ పూడికతీత పనులు 15.28 లక్షల క్యూబిక్ మీటర్లు (70 శాతం) పూర్తయ్యాయన్నారు. 2024 మార్చినాటికి ఆన్‌షోర్ ఫెసిలిటీస్, అంతర్గత రోడ్లు, డ్రైన్స్, ఫిష్ డ్రయింగ్ యార్డు నిర్మాణం వంటి మౌలిక వసతులు పూర్తి చేసే లక్ష్యంతో పనులు వేగవంతం గావించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. సిఎం హెలిప్యాడ్, పైలాన్ వద్ద ఫౌండేషన్ పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిఆపరు. బ్రేక్ వాటర్ పనులు చేపట్టే ప్రాంతంలోని భూమిపూజ జరిగే ప్రదేశంలో వుడ్ ప్లాట్ ఫాం ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టరు డాక్టర్ అపరాజిత సింగ్, పోర్టు అధికారులు రాఘవేంద్ర, డిఇ ఎం.శివయ్య, హార్బరు ఎఇఇ మహేష్, శశికుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రాధిక పాల్గొన్నారు.

## ఎసిబి వలలో తాడిగడప ఆర్ఐ

అధికారులను ఆశ్రయించాడు. దీనిపై ఎసిబి అధికారులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మున్సిపల్ ఆర్ఐ యరకరాజు వెంకట సుబ్బరాజు సూచనలతో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి కథారి నాగబాబు బాధితుడి వద్ద నుండి రూ.4 వేలు లంచం తీసుకుంటుండగా విజయవాడ అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నాఉ. ఆర్ఐ సుబ్బరాజును, అవుట్ సోర్సింగ్ ఉద్యోగి కథారి నాగబాబును ఎసిబి ప్రత్యేక న్యాయస్థానంలో హాజరపరిచారు.

## పసుపు రైతు విలవిల

రూ.1,13,400 మాత్రమే చేతికి అందుతోంది. పెట్టిన పెట్టుబడిలో సైతం రూ.36 వేలు కోల్పోవాల్సి వస్తోంది.

**దళారులే దిక్కు**

పంట చేతికొచ్చే సమయంలోనే మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఈ ఏడాది పంట ఉత్పత్తి మార్కెట్‌కు వచ్చి 40 రోజులవుతున్నా ఇప్పటి వరకు సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయలేదు. ఈక్రమంలోనే మార్కెట్లో మద్దతు ధర లభించక, అవసరమైన గోడౌన్లు అందుబాటులో లేక పండిన పంటను ఎక్కువ మంది రైతులు పొలాల్లోనే నిల్వ ఉంచారు. దీంతో అకాల వర్షాలకు 23,380 క్వింటాళ్ల వరకు తడిచిపోయింది. కానీ పసుపు సేకరణపై ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టమైన ప్రకటన చేయలేదు. దీంతో జిల్లాలో 7 వేల క్వింటాళ్లకుపైగా పసుపును రైతులు దళారులకు అయినకాడికి అమ్ముకున్నారు.

**మార్కెట్ యార్డుల ద్వారా మద్దతు ధరకు కొనాలి**

**బి.శివనాగిరెడ్డి, పసుపు రైతు, చలివేంద్రపాలెం, కంకిపాడు మండలం**

ఐదెకరాల్లో పసుపు సాగు చేశా. అకాల వర్షాలకు కొంత పంట డ్యామేజీ వచ్చింది. 90 క్వింటాళ్లు బాగుంది. 40 క్వింటాళ్లు డ్యామేజీ వచ్చింది. రెండు రకాలు కలిపి క్వింటా రూ.4,600లకు అడుగుతున్నారు. ఈధరకు అమ్మితే పెట్టిన పెట్టుబడి రాదు. మార్కెట్ యార్డుల ద్వారా మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.

**నిబంధనలు సడలించాలి**

**ఎం. మనోహర్, పసుపు రైతు, తాడిగడప, పెనమలూరు మండలం**

ఎనిమిది ఎకరాల్లో పసుపు సాగు చేశా. ఎకరాకు రూ.1.50 లక్షలు పెట్టుబడి పెట్టా. అకాల వర్షాలకు పంట తడిసి రంగు మారింది. వ్యాపారులు క్వింటా రూ.4,200కు మాత్రమే అడుగుతున్నారు. ఈ ధరకు అమ్మితే ఎకరాకు రూ.50 నుంచి రూ.60 వేల వరకు నష్టం వస్తుంది. నిబంధనలు సడలించి మార్క్‌ఫెడ్ ద్వారా తడిసిన పసుపును కొనుగోలు చేయాలి.

**పేరు మార్చుకోవడమైనది**

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ పట్టణ వాస్తవ్యులు మొహమ్మద్ నజిముద్దిన్ గారు మొహమ్మద్ నజిముద్దిన్ పాష తండ్రి తసుద్దక్ హుస్సేన్‌గా పేరు మార్చుకోవడం అయినది. ఆధార్ నెంబర్ 9214 2027 5900. తన పేరు మార్పుపై ఎవరికైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే తెలియజేయగలరు.
**సెల్ నెంబర్ 950 24 799 28**
**మొహమ్మద్ నజిముద్దిన్ పాష,**
**3-67, రైతుపేట డౌన్, నందిగామ.**

**పేరు మార్పు**

మాది గుడ్లవల్లేరు మండలం, పెంజంద్ర గ్రామము, డోర్ నెం. 2-56, అగ్నిహోత్రం కృష్ణసాయి ప్రసాదు వారి భార్య అగ్నిహోత్రం నాగ శశికళ. ఇప్పుడు నా ఆధార్‌కార్డు నందు అగ్నిహోత్రం నాగ వెంకట శశికళ. ఇక నుంచి చట్ట ప్రకారం అగ్నిహోత్రం నాగ వెంకట శశికళగా మార్పు చేయటమైనది. నా తండ్రిగారైన పరాశరం వెంకట శ్రీధర్. వారు పరాశరం నాగ శశికళగానే నా సర్టిఫికెట్లుగా వ్రాయించారు. ఇప్పుడు అగ్నిహోత్రం నాగ వెంకట శశికళగానే పరిగణనలోనికి తీసుకోవలెను.

**పేరు మార్చుకోవడమైనది**

ఎన్టీఆర్ జిల్లా , నందిగామ పట్టణ వాస్తవ్యులు మొహమ్మద్ కరీమున్నీస బేగం గారు మొహమ్మద్ కరీమున్నీస భర్త మొహమ్మద్ నజిముద్దిన్ పాష గా పేరు మార్చుకోవడం అయినది. ఆధార్ నెంబర్ 9570 6194 8248. తన పేరు మార్పుపై ఎవరికైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే తెలియజేయగలరు. సెల్ నెంబర్ 950 24 799 28.
**మొహమ్మద్ కరీమున్నీస**
**3-67, రైతుపేట డౌన్, నందిగామ**

**పేరు మార్పు**

నేను గుడ్లవల్లేరు మండలం, పెంజంద్ర గ్రామము నందు అగ్నిహోత్రం వీర రాఘవాచార్యులు గారి కుమార్తె అగ్నిహోత్రం సుందరమ్మని. నేను చదువుకున్న సర్టిఫికెట్లులో అలాగే ఉన్నాయి. నాకు వివాహం అయిన తర్వాత నా భర్త అయిన రొంపిచర్ల మురళీ గారు రొంపిచర్ల సుప్రియగా మార్చినారు. నాకు చట్ట ప్రకారం గవర్నమెంటు పాన్‌కార్డు, ఆధార్, బ్యాంకు అకౌంట్లు అన్నియు రొంపిచర్ల సుప్రియగానే పరిగణనలోకి తీసుకొని యున్నారు.

## గ్రామపంచాయతీ కార్యాలయము, పరిటాల

### టెండరు నోటీసు

**ఆర్.ఓ.సి. నెం.** **తేది: -05-2023**

యన్‌టిఆర్ జిల్లా, కంచికచర్ల మండలం, పరిటాల గ్రామపంచాయతీ నందు ది.15-5-2023వ తేదీ సోమవారం ఉదయం 11-00 గం.ల నుండి 1-00 గం.ల వరకు ఈ దిగువ తెలిపిన పనులకు ఏజెన్సీ పద్ధతిపై ది. 01-04-2023 సం॥ నుండి ది.31-3-2024వ సం॥ వరకు 1 సం॥ కాలము పనిచేయుటకు పరిటాల పంచాయతీ కార్యదర్శి వారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. టెండరు నందు పాల్గొనదలచిన వారు నిర్ణయించిన ధరావత్తు సొమ్ము ముందుగా చెల్లించి సదరు రశీదును జతపర్చి టెండరు దాఖలు చేయవలెను. రాబడిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3-00 గం.లకు టెండరుదారుల సమక్షంలో తెరువబడును. ధరావత్తు చెల్లించని టెండర్లు నిరాకరించబడును. టెండరు షరతులు మరియు ఇతర వివరములు కార్యాలయము పని వేళల యందు తెలుసుకొనవలయును.

| వ.నెం. | పనివివరము | కావల్సినవారు | చెల్లించవలసిన ధరావత్తు |
|---|---|---|---|
| 1. | పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులు నిర్వహించుట | 20 మంది (ఇరవై) | రూ.5,000 (అక్షరాల ఐదువేల రూపాయలు మాత్రమే) |
| 2. | మంచినీటి సరఫరా పనులు నిర్వహించుట | 5 మంది (ఐదు) | |
| 3. | వీధి విద్యుత్ దీపముల రిపేరు పనులు | 4 మంది (నాలుగు) | |
| 4. | ట్రాక్టరు డ్రైవర్ | 3 (ముగ్గురు) | |

**టెండరుతేది: 15-5-2023 సోమవారం ఉదయ 11-00 గం.ల నుండి 1-00 గం.ల వరకు.**

**పంచాయతీ కార్యదర్శి నోటు :** 1) గతంలో పంచాయతీలో పనిచేస్తున్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పంచాయతీ నగదు నిల్వలను బట్టి పేమెంటు చేయబడును.

**సం/- మహ్మమద్ ఖదీర్ మీర్జావలి**
**పంచాయతీ కార్యదర్శి,**
**గ్రామపంచాయతీ, పరిటాల.**

## దేవస్థానం అభివృద్ధి పనులు ప్రారంభం

**ప్రజాశక్తి-గుడివాడ**

గుడివాడలో దేవస్థానాల అభివృద్ధికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) సంకల్పంతో కృషి చేస్తున్నారని వైసీపి పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను అన్నారు. శుక్రారం స్థానిక బంటుమిల్లిరోడ్డులోని శ్రీ భీమేశ్వరస్వామి వారి

పనులను ప్రారంభిస్తున్న గొర్ల శ్రీను

దేవస్థానంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ శ్లాబ్ నిర్మాణ పనులను పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను, దేవదాయ శాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవస్థానంలో రూ.1.75 కోట్లతో మండపం, అర్చక క్వార్టర్స్, ఉత్తర ద్వారా గోపురం, శాలహారం నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఈవో షణ్ముఖ నటరాజన్, అభివృద్ధి కమిటీ చైర్మన్ చందరాల హరిరాంబాబు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, జొగా సూర్య ప్రకాష్, జ్యోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వంశీ, కొడాలి నానిని కలిసిన వైసిపి నేతలు

**ప్రజాశక్తి - విజయవాడ రూరల్**

మాజీ మంత్రి గుడివాడ నియోజకవర్గ శాసనసభ్యులు కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని), గన్నవరం

కొడాలి నాని, వల్లభనేని వంశీమోహన్‌తో వైసిపి నాయకులు

నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్‌లను నిడమానూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కన్వీనర్ పరిమి వంశీ, సింధూర గ్రామ సర్పంచ్ శీలం రంగారావులు గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ సందర్భంగా వంశీ, కొడాలి నాని మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని తరగతుల ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి నిరంతరం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. నవరత్నాలు పథకాల ద్వారా ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారన్నారు.దేశంలో మిగతా రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. గ్రామాభివృద్ధికి తమ తమ వంతుగా కృషిచేస్తామని ఎమ్మెల్యేలు కొడాలి నాని, వల్లభనేని వంశీ కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ రంగారావు చెప్పారు.

## వైసిపి పాలనా తీరు అప్రజాస్వామికం : తాతయ్య

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట**

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ తీరు అప్రజాస్వామికంగా ఉందని టిడిపి నియోజక ఇన్‌ఛార్జి శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) విమర్శించారు. తన నివాసంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్రిటీషు వారిని తలదన్నేలా జగన్ రెడ్డి పరిపాలన అత్యంత దారుణంగా ఉందని విమర్శించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్-19ను లోకేష్ ఉపయోగించుకోవడం పట్ల వైసిపి ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరం ఏమిటో తెలియజేయాలని కోరారు. జీవో 1 రద్దుపై ఆయన హర్షం వ్యక్తంచేఆరు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మేకా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వరరావు, గొట్టే నాగరాజు, గుంజా నరసయ్య, శ్రీనివాసరావు, గెల్లా వైకుంఠేశ్వరరావు, కర్ల జ్యోజి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

# సిఎం సభను విజయవంతం చేయాలి

## ఏర్పాట్లపై సమీక్షలో కృష్ణా కలెక్టర్ పి.రాజాబాబు

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)**

వివిధ శాఖల సమన్వయంతో ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. ఈనెల 22న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి జిల్లా పర్యటన పురస్కరించుకుని శుక్రవారం స్పందన సమావేశపు మందిరంలో ఆయన వివిధ శాఖల అధికారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేత పోర్టు ప్రాంతంలో ఆవిష్కరించే పైలాన్, పూజా కార్యక్రమాల నిర్వహణ దగ్గర నుంచి స్విమ్మింగ్ ఫూల్ వద్ద జరిగే బహిరంగ సభ ముగింపు వరకు పటిష్టమైన బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. విఐపి, సామాన్య ప్రజానీకానికి కేటాయించిన వాహనాల పార్కింగ్ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి వచ్చి వెళ్లే సమయాల్లో ట్రాఫిక్ సమస్యలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. హెలీప్యాడ్ వద్ద స్వాగత, వీడ్కోలు, బహిరంగ సభ స్టేజ్‌పై ఉండే ముఖ్యులను ప్రొటోకాల్ విధానంలో పేర్లను ఖరారు చేయాలన్నారు. బహిరంగ సభ వద్ద స్టేజ్ అలంకరణ. ఫ్లెక్సీల ఏర్పాటు, ప్రొటోకాల్ ప్రకారం సీటింగ్ కేటాయింపు, ఇతర అల్పాహారాలుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ముఖ్యమంత్రి సభ వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు, పోర్టుకు భూములిచ్చిన రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం, స్టాళ్ల ఏర్పాటు, సభకు వచ్చిన ప్రజలకు త్రాగునీరు, మొబైల్ టాయిలెట్లు, డస్ట్ బిన్లు ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సభాస్థలి వద్ద ఎంపీడీఓ, తహశీల్దార్, ఏపీఎంలకు కేటాయించిన గ్యాలరీల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాధ్యత వహించాలన్నారు. సభా ప్రాంగణంతో పాటు ముఖ్యమంత్రి కాన్వాయి మార్గంలో ప్రజల నుంచి స్పందన అర్జీలను స్వీకరించేందుకు వీలుగా ఏర్పాటు చేసిన 150 మంది వాలంటీర్లకు స్పందన లోగోతో టీషర్టను సరఫరా చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, డిఎస్‌పిలు వై.మాధవ రెడ్డి, ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న బిసి నేతలు

# పార్లమెంట్లో బిసి బిల్లు పెట్టే వరకూ పోరాటం

## రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, పిల్లి సుభాష్‌చంద్రబోస్

**ప్రజాశక్తి-గుడివాడ**

పార్లమెంట్‌లో బిసిల బిల్లు పెట్టే వరకూ వరకు విశ్రమించేది లేదని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, పిల్లి సభాష్‌చంద్రబోస్ అన్నారు. శక్రవారం రాత్రి గుడివాడలోని ముగ్గు బజార్ వద్ద మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిభాయి పూలేల విగ్రహాలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య, పిల్లి సభాష్‌చంద్రబోస్ మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ సాధికారతకు జగన్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మహనీయులైన జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహం ఆవిష్కరించడం గర్వంగా ఉందన్నారు. ఐకమత్యం ద్వారా బీసీల హక్కులను పోరాటం చేసి సాధించుకోవాలన్నారు. బీసీలంతా కుల,మత విభేదాలు లేకుండా ఒక్కటే భావితరాలకు బీసీ ఫలాలను అందించాలని కోరారు. తొలుత బిసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుకొల్లు వెంకటమల్లేశ్వరరావు, నియోజకవర్గ అధ్యక్షులు దారం నరసింహారావుల అధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిభాయి పూలేల కాంస్య విగ్రహాల ఆర్.కృష్ణయ్య, పిల్లి సభాష్‌చంద్రబోస్ అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్.మారేష్, మహిళ సంఘం అధ్యక్షురాలు వేముల బేబీరాణి, నాయకులు యామినీదేవి, దొండపాటి కృష్ణ, తమ్మా రమేష్, యార్లగడ్డ గోవర్ధనరావు, సంభాని రంగారావు, సిహెచ్ సత్యనారాయణ, లోయ రాధాకృష్ణ, బోయిన సోమశేఖర్, మూడెడ్ల ఉమా, ఎం.రాణి, ఉక్కంటి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు బెదిరిస్తూ నోటీసులు ఇవ్వడం దారుణం : సిపిఎం

**ప్రజాశక్తి - గుడివాడ**

అర్ధరాత్రి పోలీసులు ఇళ్లకు వచ్చి బెదిరిస్తూ నోటీసులు ఇవ్వడం దారుణమని సిపిఎం గుడివాడ పట్టణ కార్యదర్శి ఆర్ సి పి రెడ్డి ఖండించారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులు పి.రామచంద్రయ్య ఆధ్వర్యంలో అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన వరి, మొక్కజొన్న, వేరుశనగ రైతులకు రాష్ట్ర ప్రభుత్వ నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్‌తో ముఖ్యమంత్రి కార్యాలయం ముట్టడిస్తామని పిలుపు ఇచ్చారన్నారు. దానిలో భాగంగా పోలీసులు బెదిరిస్తూ నోటీసులు ఇవ్వడం దారుణమని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. అర్ధరాత్రి వచ్చి పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్లి నోటీసులిచ్చి పంపడం ఎంతవరకు సబబు అని

ఆర్‌సిపి రెడ్డి వద్ద పోలీసులు

తమ్మిశెట్టి లక్ష్మణరావు ఇంటికి వచ్చిన పోలీసులు

ప్రశ్నించారు. ఏ సంఘాలు పిలుపునిచ్చాయో తెలియకుండా పట్టణంలో ప్రశ్నించే వ్యక్తులను భయభ్రాంతులకు గురి చేయడం అప్రజస్వామికమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు, ఐద్వా కార్యదర్శి పి.రజని, సిఐటియు నాయకురాలు ఎండి హాఫిజా తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ లోక్ అదాలత్

**ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)**

జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని డిఎల్ఎస్ఏ కార్యదర్శి కె.వి.రామకృష్ణయ్య తెలిపారు. మచిలీపట్నం, విజయవాడ, గుడివాడ, నూజివీడు, నందిగామ, అవనిగడ్డ, కైకలూరు, గన్నవరం, తిరువూరు, జగ్గయ్యపేట, బంటుమిల్లి, మైలవరం, ఉయ్యూరు, మొవ్వ కోర్టుల ఆవరణలో ఈ జాతీయ లోక్అదాలత్ జరుగుతుందని పేర్కొన్నారు.

## మజ్జిగ కేంద్రం ప్రారంభం

**ప్రజాశక్తి-గుడివాడ**

టీడీపి నాయకులు వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత వెనిగండ్ల రాము ఆద్వర్యంలో ప్రారంభమైన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని గుత్తా చంటి, లింగం చిట్టిబాబు, అందుగల యేసుపాదం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా టిడిపి నాయకులు వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా తరగతుల నిర్వహణ

## ఫిట్జీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : ఎస్‌ఎఫ్‌ఐ

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న ఫిట్జీ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం ప్రశాంతంగా నిరసన తెలియచేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులపై కళాశాల యాజమాన్యం, సెక్యూరిటీ సిబ్బంది దాడి చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులను బలవంతంగా బయటకు తోసివేసి, వారిపై ఫిట్జీ కళాశాల సెక్యూరిటీ సిబ్బందిచే దాడి చేయించింది. సాదారణంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేసవిలో తరగతులు నిర్వహించడం విరుద్ధం. అయితే ఫిట్జీ కళాశాల యాజమాన్యం మాత్రం ఇష్టానుసారంగా ఉదయం నుండి సాయంత్రం వరకు వేసవిలో కూడా తరగతులను నిర్వహిస్తూ విద్యార్థులపై తీవ్ర మానసిక ఆందోళనను పెంచుతున్నారు.

నాయకులను అడ్డుకుంటున్న కళాశాల సిబ్బంది

ఈ విషయంపై పలువురు తల్లిదండ్రులు కూడా గతంలో యాజమాన్యాన్ని నిలదీశారు. అయితే కళాశాల యాజమాన్యం వినకుండా యథేచ్ఛగా తరగతులను నిర్వహిస్తుంది. ఈ విషయమై కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ ఎన్‌టిఆర్ జిల్లా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్‌తో మాట్లాడేందుకు ఎస్‌ఎఫ్‌ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు కళాశాలలోకి ప్రవేశించే సమయంలో లోపలకు వెళ్లనివ్వకుండా కళాశాల యాజమాన్యం, సెక్యూరిటీ సిబ్బంది ఆయనపై దాడికి దిగారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎం.సోమేశ్వరరావు మాట్లాడుతూ వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న విద్యా సంస్థలపై

ఆందోళన చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిట్జీ కళాశాల వద్ద ఆందోళన నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులను బయటకు పంపించాలని యాజమాన్యాన్ని కోరగా ఎస్‌ఎప్‌ఐ నాయకులపై కళాశాల యాజమాన్యం, సెక్యూరిటీ సిబ్బందిపై దాడి చేశారని అన్నారు. దీనిపై వెంటనే కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. తక్షణమే విద్యా శాఖాధికారులు స్పందించి కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ విజయవాడ నగర నాయకులు మన్మద, భార్గవ్, రాజకుమార్, షైనీ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా జెవివి సమ్మర్ క్యాంప్

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** 50వ డివిజన్‌లోని అరుణా హైస్కూల్‌లో జనవిజ్ఞాన వేదిక విజయవాడ పశ్చిమ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపు పదో రోజు శుక్రవారం ఉత్సాహంగా సాగింది. జెవివి ప్రతినిధి వల్లబాబురపు ప్రసాద్ ప్రదర్శించిన ఇంద్రజాల ప్రదర్శనలు విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చేతిపై కర్పూరం వెలిగించడం విద్యార్థులతో చేయించారు. మ్యాజిక్‌లోని మెళకువలను విద్యార్థులకు తెలిపారు. పేపర్ కటింగ్స్‌పై శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు ఆసక్తితో శిక్షణలో పాల్గొన్నారు. జెవివి నాయకులు అరుణ కుమార్ మాట్లాడుతూ ప్రకతి సూత్రాలపై ఆధారపడి ఉన్న ఈ సష్టి గమనంలో ప్రతిదానికి ఒక హేతు ఉంటుందన్నారు. ప్రశ్నించటం ద్వారా, విశ్లేషించుకోవడం ద్వారా హేతువు బోధపడుతుందన్నారు. మహిమల పేరుతో ఇటువంటి ట్రిక్కులతో మోసాలు చేసే వారిని గమనించాలన్నారు. వీటిపై అవగాహన ఉన్నప్పుడే ఇటువంటి మోసాలను అరికట్టగలుగుతామన్నారు. ఈ శిక్షణా శిబిరాన్ని రవి, శోభన్ కుమార్ పర్యవేక్షించారు.

## మొబైల్ చలివేంద్రం ప్రారంభం

**ప్రజాశక్తి-భవానీపురం:** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు శ్రీనివాస నిలయం చారిటీస్, వెస్పో ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొబైల్ (సంచార) చలివేంద్రంను

విజయవాడ గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్ వద్ద ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ తోలేటి శ్రీకాంత్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహర్తి తీర్చేందుకు మొబైల్ చలివేంద్రం బాగా ఉపయోగపడుతుందని అన్నారు. మొబైల్ చలివేంద్రం ద్వారా నగరంలోని ముఖ్యమైన కూడళ్లలో అత్యధికంగా ప్రజల దాహర్తి తీర్చేందుకు కషిచేస్తున్న శ్రీనివాస నిలయం చారిటీస్ వ్యవస్థాపకులు కటకం శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షురాలు శనగపాటి జయలక్ష్మిని అభినందించారు.

## నీటి ఎద్దడి నివారణకు ట్యాంకర్లు : ఎంపి

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** ప్రజా సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నాని విజయవాడ ఎంపీ కేశినేని నాని హామీ ఇచ్చారు. శుక్రవారం విజయవాడ పార్లమెంట్ పరిధిలోని గ్రామాలకు వాటర్ ట్యాంకర్‌లను ఆయన పంపిణీ చేశారు. గ్రామాల్లో తాగునీటి అవసరాల కోసం ఒక్కో గ్రామ పంచాయతీకి రూ.2.50 లక్షల వ్యయంతో ఎంపీ నిధులతో వాటర్ టాంకర్లను ఎంపీ కేశినేని నాని అందజేశారు. తొలి విడతగా కంచికచర్ల మండలానికి 11 ట్యాంకర్లను పంచాయతీ కార్యదర్శులకు అందించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ త్వరలోనే నందిగామ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు ఎంపీ నిధులతో వాటర్ ట్యాంకర్లు అందిస్తామని చెప్పారు. తొలివిడతలో భాగంగా 112 ట్యాంకర్లు మంజూరయ్యాయని, అందులో భాగంగా 11 ట్యాంకర్లు అందజేశామని చెప్పారు. సుమారు రూ.10 కోట్ల ఖర్చుతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. ఏ.కొండూరు మండలంలో కిడ్నీ బాధిత గ్రామాల్లో ఐదు వేల లీటర్ల కెపాసిటీ ఉన్న ట్యాంకర్లను అందిస్తున్నామని చెప్పారు.

# దుర్గగుడిలో ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ధర్మపథంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన కళా ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ధర్మపథం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా దుర్గగుడి మహామండపం ఆరవ అంతస్తుపైన గల వేదికపై తెలంగాణా రాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన ఆషా నాయుడు కళా బృందం పలు భక్తి గీతాలకు చేసిన కూచిపూడి నృత్యాలు అలరించాయి. పూజ నృత్యం, గణేషాయ ధీమణి, జతిస్వరం, బొమ్మ భీమ్మత, ఓం శివోహం, చందన చర్చి, వేలవా, మహేశ్వరీ మహిషాసుర మర్ధనీ వంటి నృత్య ప్రదర్శనలను ఆషానాయుడు, ఐశ్వర్య, భాగ్యలక్ష్మి, హిమశ్రీ, విభశ్రీ, చరిత, హేమన్య, జయతి, సుమేధ, రోహిత, కృతి, అవనిక తమ హావభావాలతో నృత్య ప్రదర్శనలు పలువురు భక్తులను అలరించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ఇఓ భ్రమరాంబ, ఛైర్మన్ కర్నాటి రాంబాబు, పాలకమండలి సభ్యులు పాల్గొని పర్యవేక్షించారు.

దుర్గమ్మను దర్శించుకునేందుకు శుక్రవారం యాత్రికులు తరలివచ్చారు. నిత్య ఆర్జిత సేవలైన శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, శ్రీచక్రనవావరణార్చన, చండీ హోమం, శాంతికళ్యాణం, ఇతర సేవల్లో యాత్రికులు పాల్గొన్నారు. దుర్గమ్మను ఎంపి ఎం.భరత్, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా దంపతులు, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.మానవేంద్రనాథ్‌రాయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కర్నాటి రాంబాబు వారికి స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు.

## సిబిఎస్‌సి ఫలితాల్లో శ్రీ చైతన్య ప్రభంజనం

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** పదో తరగతి సిబిఎస్‌సి ఫలితాలలో విజయవాడ శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ స్కూల్, పటమట, గాయత్రీ నగర్ శ్రీ చైతన్య సి బి ఎస్ సి పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ సాధించారని విజయవాడ జోన్ శ్రీ చైతన్య స్కూల్స్ ఈజి ఎం మద్దినేని మురళి కష్ణ తెలిపారు. పటమట లోని స్కూల్ అవరణ లో ఎర్పాటు చేసిన సమావేశంలో వివరాలు తెలియజేశారు. 487 మార్కులతో మొదటి స్థానంలోను, ఎన్ శ్రీ షణ్ముఖ్, వై మనిష్ వరుసుగా 485 మార్కులతో రెండవ స్థానంలోనూ, ఎం.హర్షిత, జి రిత్విక వరుసగా 484 మార్కులతో మూడో స్థానంలోనూ నిలిచారని తెలిపారు. ఎం.పద్మావతి, డి. లక్ష్మి, జి ఏ జాన్సన్ వరుసగా 482 మార్కులతో నాల్గవ స్థానాలు సాధించారని, అన్నారు. 485 పైబడి మార్కులు సాధించిన విద్యార్థులు 8 మంది ఉన్నారని తెలియజేశారు. ఇటువంటి ఘనత సాధించడానికి కారణం చైతన్య పాఠశాలలో బోర్డ్ సిలబస్ తో పాటు అదనంగా చైతన్య యాజమాన్యం తయారుచేసిన కరికులం కూడా ఎంతో దోహదపడుతుందని కొనియాడారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శ్రీ చైతన్య పాఠశాల రీజనల్ ఇన్‌ఛార్జి ఆర్.పద్మ, గాయత్రి నగర్ క్యాంపస్ ప్రిన్సిపల్ యు.రజిత, జోనల్ అకాడమిక్ డీన్, వెంకటేశ్వర్లు, గాయత్రి నగర్ పాఠశాల అకాడమిక్ డీన్ నాగార్జున అభినందనలు తెలిపారు.

## హెచ్‌డిఎఫ్‌సి ఉపాధి అవకాశాలు

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:** గ్రాడ్యుయేట్లు, పోస్టు గ్రాడ్యుయేట్లకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో హెచ్‌డీఎఫ్‌సి బ్యాంక్, టాస్క్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు బ్యాంకు హెడ్ రంగ సుబ్రమణియన్ ఒక ప్రకటనలో తెలిపారు. లాభాపేక్ష లేని సంస్థ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి సంస్థతో కలసి ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. దీని ద్వారా టాస్క్‌తో రిజిస్ట్రరయిన 700 సంస్థలలో ప్రతిభావంతులైన వారికి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. వివరాలకు బ్యాంకు వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.

## టాటా టీ గోల్డ్ ప్రత్యేక ప్యాకేజీ

**ప్రజాశక్తి-విజయవాడఅర్బన్:** మాతృదినోత్సవం సందర్భంగా మాతృప్రేమను తెలియజేసేందుకు టాటా టీ గోల్డ్ ప్రత్యేకంగా మై టర్న్ టు కేర్ ప్యాకేజింగ్‌ను రూపొందించినట్లు సంస్థ మార్కెటింగ్ ఇన్‌ఛార్జి కె.ఎస్.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా వినియోగదారులు తమ తల్లితో కలసి ఉన్న చిత్రంతో కూడిన టాటా టీ గోల్డ్ కేర్ ప్యాక్‌ను ప్రత్యేకంగా వినియోగదారులకు అందించనున్నారని తెలిపారు. ఈ వినూత్నమైన ఆలోచనతో తల్లులకు ప్రత్యేకమైన సందేశం అందించాలన్నదే తమ ఉద్దేశమని తెలిపారు. ఈ ప్యాక్‌ను నేరుగా ఇళ్లకు రెండు నుండి నాలుగు వారాల వ్యవధిలో డెలివరీ చేయనున్నట్లు తెలిపారు.

# కెబిఎన్‌లో ఎంఎస్‌సి డేటా సైన్స్ కోర్సు

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** రాష్ట్రంలోనే మొదటిసారిగా ఎంఎస్సీ (డేటా సైన్స్) కోర్సును కాకరపర్తి భావనారాయణ కళాశాల(కెబిఎన్ కాలేజీ)లో ప్రవేశ పెడుతున్నట్లు ఆ కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల కమిటీ కార్యాలయంలో గురువారం నూతన కోర్సుకు సంబంధించిన బ్రోచర్‌ను విడుదల చేశారు. అనంతరం కార్యదర్శి తూనుకుంట్ల శ్రీనివాసు మీడియాతో మాట్లాడుతూ డీమ్డ్ యూనివర్శిటీలు మినహా సాధారణ విద్యా కోర్సులను నిర్వహించే కళాశాలల్లో రాష్ట్రంలోనే మొదటి సారిగా తమ సంస్థ ఈ పీజీ కోర్సును ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించనుందన్నారు. ఉన్నత విద్యామండలి, యుజీసీ తదితర సంస్థల నుంచి ఈ కోర్సుకు అవసరమైన అనుమతులు మంజూరయ్యాయన్నారు. కంప్యూటర్‌సైన్స్, కంప్యూటర్ అప్లికేషన్స్ స్టాటిస్టిక్స్, డేటాసైన్స్, అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, బీవోక్, తదితర డిగ్రీ కోర్సులను పూర్తి చేసిన వారు అర్హులని పేర్కొన్నారు. అదేవిధంగా బీటెక్‌లో సీఎస్‌ఈ, ఈసీఈ, ఈఈఈ, ఈ అండ్ ఐటీ కోర్సులు పూర్తి చేసిన వారు సైతం ఈ ఎంఎస్సీ (డేటా సైన్స్) కోర్సు చేయటానికి అర్హులని తెలిపారు. ప్రధానంగా ప్రపంచ వ్యాపితంగా డేటా ఎనలిస్టుల కొరత అత్యధికంగా ఉందన్నారు. ఈ రంగానికి సంబంధించి ఏడాదికి సుమారు 25 వేల మంది ఉద్యోగుల కొరత ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయన్నారు. అలాగే డేటా సైంటిస్ట్,డేటా ఎనలిస్ట్, మిషన్ లెర్నింగ్ ఇంజనీర్, బిజనెస్

బ్రోచర్‌ను విడుదల చేస్తున్న కళాశాల యాజమాన్యం

ఇంటిలజెన్స్ ఎనలిస్ట్, డేటా ఇంజనీర్, బిగ్ డేటా ఇంజనీర్, డేటా విజువలైజేషన్ డవలపర్, డేటా ఆర్కిటెక్ట్, డేటా మినింగ్ ఇంజనీర్, డేటా స్టేటజిస్ట్ తదితర జాబ్‌లకు సంబంధించి ఈ కోర్సు చేసిన వారు అర్హులని వివరించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, పీఎల్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.